TEL: T/TG/ 2024/0814

మన తెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 100 | మంగళవారం 03-12-2024 | పేజీలు : 5 | వెల :4/-

పార్లమెంట్‌లో కొనసాగుతూనే ఉన్న

అదానీ రచ్చ..

న్యూఢిల్లీ : నేడు పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైన వెంటనే ప్రముఖ పారిశ్రామికవేత్త అదానీ లంచం ఆరోపణలు, సంభాల్ ఇష్యూ, తమిళనాడు వరదలు, బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులు, అజ్మీర్ షరీఫ్ దర్గా అంశంపై చర్చించాలంటూ విపక్షాలు పట్టుబట్టాయి. ఈ మేరకు ఉభయ సభల్లో ప్రతిపక్ష ఎంపీలు వాయిదా తీర్మానాలు ప్రవేశపెట్టారు. అమెరికాలో అందానీ లంచం ఆరోపణలపై చర్చ జరపాలని కాంగ్రెస్ ఎంపీ మాణిక్యం ఠాగూర్ లోక్ సభ స్పీకర్ కు వాయిదా తీర్మానం ఇచ్చారు. ఫెంగల్ తుఫాన్ ప్రభావంతో తమిళనాడులోని విల్లుపురం, కడలూరు, చెంగల్‌పట్టు, పుదుచ్చేరి జిల్లాల్లో మునుపెన్నడూ లేని విధంగా వర్షాలు, భారీ వరదల కారణంగా నిలిచిన పంటలు, ఆస్తుల నష్టంపై చర్చించాలని డీఎంకే ఎంపీ టీఆర్ బాలు వాయిదా తీర్మానం నోటీసు ఇచ్చారు.

బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగిన అకృత్యాలు, చిన్మోయ్ కృష్ణ దాస్‌తో సహా ముగ్గురు ఇస్కాన్ సన్యాసుల అరెస్టుపై చర్చకు పట్టుబడుతూ ఆప్ ఎంపీ రాఘవ్ చద్దా రాజ్యసభలో బిజినెస్ నోటీస్ ప్రవేశపెట్టారు. సంభాల్ హింసాకాండ, అజ్మీర్ షరీఫ్ దర్గా అంశంపై చర్చ కోరుతూ కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్‌గర్హి రాజ్యసభ చైర్మన్ కు వాయిదా తీర్మానం ఇచ్చారు. అయితే ప్రతిపక్షాల వాయిదా తీర్మానాలను రాజ్య సభ చైర్మన్, లోక్‌సభ స్పీకర్ తిరస్కరించారు. దీంతో విపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. అదానీ, సంభాల్ ఇష్యూపై చర్చ పెట్టాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సభ్యులను కంట్రోల్ చేసేందుకు స్పీకర్ ప్రయత్నించినప్పటికీ సభ ఆర్డర్ లో లేకపోవడంతో పార్లమెంట్ ఉభయ సభలు వాయిదా పడ్డాయి. తిరిగి మధ్యాహ్నం 12 గంటలకు సభ కార్యకలాపాలు ప్రారంభం కాగా.. మళ్లీ విపక్షాలు ఆందోళనకు దిగాయి. దీంతో పార్లమెంట్ ఉభయ సభలను రేపటికి వాయిదా వేశారు

- తమిళనాడులో వరదలు..
- బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు
- సంబాల్‌లో హింసాకాండపై విపక్షాల వాయిదా తీర్మానాలు
- వెనక్కి తగ్గని విపక్షాలు
- పట్టు వీడని అధికార కూటమి
- ఐదో రోజు సేమ్ సీన్
- పార్లమెంట్ ఉభయ సభలు రేపటికి వాయిదా

చంద్రబాబుతో పవన్ కల్యాణ్ భేటి..

రాజ్యసభ అభ్యర్థుల ఎంపికపై చర్చ

- ఢిల్లీ టూర్ విశేషాలు వివరించిన ఉప ముఖ్యమంత్రి
- రాజ్యసభ సభ్యుల ఎన్నికపై సుదీర్ఘ చర్చ
- కాకినాడ పోర్ట్ సందర్శనను వివరించిన పవన్
- అక్రమాలకు అడ్డా పోర్ట్ మారిందంటూ వివరణ
- సోషల్ మీడియా అరెస్ట్ లపై ప్రస్తావన

అమరావతి : అమరావతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేడు సమావేశమయ్యారు. ఉండవల్లిలోని సిఎం నివాసానికి చేరుకున్న పవన్ ను చంద్రబాబు సాదరపూర్వకంగా ఆహ్వానించారు.. అనంతరం వీరిద్దరూ పలు అంశాలపై చర్చలు జరిపారు. ఇటీవల తాను ఢిల్లీలో జరిపిన పర్యటన వివరాలను చంద్రబాబుకు పవన్ వివరించారు.. కేంద్రం నుంచి అధిక నిధులు తెచ్చేందుకు తాను వివిధ మంత్రులతో జరిపిన చర్చలను ప్రస్తావించారు.

ఇదే సందర్భంగా రాజ్యసభ సభ్యుల ఎన్నికపై సుదీర్ఘంగా చర్చించారు.. బిజెపి ప్రతిపాదనను పవన్ ముందు చంద్రబాబు ఉంచారు.. మూడు స్థానాల అభ్యర్థుల ఎంపిక పై ఇరువురు నేతలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఇక ఇటీవల కాకినాడ పర్యటన విశేషాలను పవన్ ముఖ్యమంత్రికి వివరించారు.. కాకినాడ పోర్టు అక్రమ రేషన్ బియ్యం తరలింపునకు అడ్డాగా మారిందన్నారు. పోర్టులపై రాష్ట్ర నియంత్రణ లేకపోవడంతో ఇష్టారాజ్యంగా

మిగతా 2లో

సుప్రీంకోర్టులో అగ్ని ప్రమాదం

- సకాలంలో స్పందించిన సిబ్బంది
- మంటలను అదుపు చేసిన అగ్నిమాపక దళం
- విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు ప్రాంగణంలో స్వల్ప అగ్నిప్రమాదం జరిగింది. కోర్టు నెంబర్ 11, 12ల మధ్య ఉన్న వెయిటింగ్ ఏరియాలో నేటి మధ్యాహ్నం ఈ ఘటన చోటు చేసుకుంది. వెంటనే అప్రమత్తమైన సుప్రీంకోర్టు సెక్యూరిటీ, అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. విద్యుదాఘాతం కారణంగా ప్రమాదం జరిగినట్లు నిర్ధారించారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోకి వచ్చిందని సుప్రీంకోర్టు సిబ్బంది ప్రకటించారు. ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదని వెల్లడించారు. ఈ అగ్ని ప్రమాదంతో కోర్టు కార్యకలాపాలకు కొంత సేపు అంతరాయం ఏర్పడింది.

కూరగాయాల వ్యాపారులపై దూసుకెళ్ళిన లారీ -

10 మంది దుర్మరణం

హైదరాబాద్ : రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఆలూర్ స్టేజ్ వద్ద నేడు ఘోర రోడ్డు ప్రమాదం చోట చేసుకుంది అదుపు తప్పిన లారీ ఇక్కడ కూరగాయల అమ్మేవాళ్లపైకి దూసుకెళ్లింది. ప్రాథమిక సమాచారం ప్రకారం 10 మంది వరకు మృతి చెందారు.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని భయపడుతున్నారు. అలాగే ఈ ప్రమాదంలో మరో 15 మంది వరకు గాయపడ్డారు.. గాయపడిన వారిని చికిత్స కోసం తరలించారు.. దీనిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

రాళ్ళు, పువ్వులు వేయటంలోనూ

రేవంత్ సిద్ధహస్తుడు

- హరీశ్ రావు

- పూటకు మూడు మాటలు చెప్పడంలో ఎక్స్ ఫర్ట్ అబద్ధాలు చెప్పడంలో ఆయనకే పిహెచ్డీ
- రేవంత్ డబుల్ స్టాండర్డ్‌కు సోనియా గాంధీ కూడా బలి
- మీరు ప్రారంభించే కోకాకోలాకు నీళ్లు అదిస్తున్నది కాళేశ్వరమే
- రేవంత్ ఏడాది పాలనలో అన్ని వైపల్యాలే అంటూ హరీశ్ రావు ఫైర్

2

- ఒక్క హైదరాబాద్‌లోనే 10.52 లక్షల మందికి లబ్ధి
- సత్ఫలితాలను ఇస్తున్న ప్రజాప్రభుత్వం సంకల్పం
- సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్‌గా ఇందిరమ్మ పాలన
- ఈ మేరకు ఎక్స్‌లో ట్విట్ చేసిన రేవంత్
- కోకాకోలా ప్లాంట్‌ను ప్రారంభించిన రేవంత్

గృహజ్యోతితో పేదల ఇళ్లలో వెలుగులు

హైదరాబాద్ : పేదల ఇంట విద్యుత్ వెలుగులు పంచాలన్న ప్రజా ప్రభుత్వ ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకం సత్ఫలితాలను ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గృహజ్యోతి పథకం కింద కేవలం హైదరాబాద్ లోనే 10.52 లక్షల కుటుంబాలు లబ్ది పొందుతున్నాయని సీఎం చెప్పారు. ఈ పరిణామం హర్షణీయం అని పేర్కొన్నారు. సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ గా ఇందిరమ్మ పాలన నిలుస్తోందని సీఎం వివరించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి ట్వీట్ చేశారు.కాగా, పేదలపై కరెంట్ బిల్లు భారం తప్పించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం 'గృహజ్యోతి' పథకాన్ని అమలు చేస్తున్నది. ఈ పథకం కింద నెలకు 200 యూనిట్ల లోపు విద్యుత్ ను వినియోగించే కుటుంబాలకు ప్రభుత్వం ఉచితంగా కరెంట్ అందిస్తోంది. దీంతో ఆయా కుటుంబాలకు కరెంట్ బిల్లు చెల్లించే అవసరం తప్పింది. ఆమేరకు కుటుంబాలపై భారం తగ్గింది. సిద్దిపేట -సిద్దిపేట జిల్లాలో వేయి కోట్ల రూపాయిలతో

మిగతా 2లో

కుమారుడికి బైడన్ క్షమాభిక్ష

- ఆగ్రహం వ్యక్తం చేసిన ట్రంప్
- ఆదాయపన్ను అక్రమ తుపాకీ కేసులో దోషిగా బైడన్ కుమారుడు
- విచక్షణాధికారం ఉపయోగించి కొడుకుకు విముక్తి
- ఇది అధికార దుర్వినియోగం అంటూ ట్రంప్ ఫైర్
- క్యాపిటల్ హిల్ దాడి దోషులకు క్షమాభిక్ష ఎందుకివ్వలేదంటూ ప్రశ్న

2లో

ఫుట్ బాల్ మ్యాచ్ సందర్భంగా ఫ్యాన్స్ మధ్య గొడవ.. గినియాలో వంద మంది మృతి

2లో

నక్సల్స్ మృతదేహాలను వారి బంధువులకు చూపండి : హైకోర్టు ఆదేశం

2లో

రాళ్ళు, పువ్వులు వేయటంలోనూ రేవంత్ సిద్ధహస్తుడు : హరీశ్ రావు

హైదరాబాద్ : మాటలు మార్చటంలో రేవంత్ రెడ్డి పీహెచ్‌డీ చేశారని.. రెండు కాదు.. మూడో మాట కూడా మార్చగల నేర్పరి అని మండి పడ్డారు బిఆర్ఎస్ సీనియర్ నేత , ఎమ్మెల్యే హరీశ్ రావు. పూటకో పార్టీ మార్చటం రేవంత్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య అని, రాక్షసులు అన్న నోటితోనే.. దేవత అని పొగడగల సామర్థ్యం ఆయన సొంతమని విమర్శించారు. ఏడాది పాలనలో కూల్చివేతలు తప్ప.. రేవంత్ నిర్మించినవి లేవని, తనది కూడా పోలీస్ కుటంబం అన్న సీఎం పోలీస్ కుటుంబాలను రాచిరంపాన పెడుతున్నారని తీవ్రస్థాయిలో ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఆయన నేడు 'నాడు నేడు' పేరుతో ఎన్నికల ప్రచారంలో సీఎం ఇచ్చిన హామీలను స్క్రీన్‌లో ప్రదర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రికి సిగ్గు ఎగ్గు లేదంటూ ఫైర్ అయ్యారు. ఏడాది పాలనలో రైతుబంధు,బతుకమ్మ చీరలు, ఎల్ఆర్ఎస్, కాళేశ్వరం ప్రాజెక్ట్ సహా.. ప్రతి అంశంపై సీఎం రేవంత్ రెడ్డి మాట మార్చారని ఎత్తి చూపారు. ఆడపిల్లను మోసం చేయటమంటే పాపం చేసినట్లు తెలంగాణ సమాజం భావిస్తుందని హరీష్ రావు అన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట ప్రకారం ఎల్ఆర్ఎస్ కట్టొద్దని ప్రజలను కోరుతున్నామని అన్నారు. పోటీ పరీక్షల విషయంలో ముఖ్యమంత్రిది.. డబుల్ కాదు.. ట్రిపుల్ స్టాండర్డ్ అని ధ్వజమెత్తారు. పార్టీ ఫిరాయింపుల విషయంలో సైతం రేవంత్ రెడ్డి మాట మార్చారని విమర్శించారు. సీఎం ప్రారంభించబోయే కోకాకోలా కంపెనీకి సరఫరా అయ్యే నీళ్ళు కూడా కాళేశ్వరం నీళ్ళేనని అన్నారు. పోటీ పరీక్షల వాయిదా విషయంలో ఎవరు తలకమాసినోడో రేవంత్ రెడ్డికు తెలుసునని అన్నారు.

సోనియా గాంధీ కూడా బలయ్యారు..

సీఎం రేవంత్ రెడ్డి డబుల్ స్టాండర్డ్‌కు సోనియా గాంధీ కూడా బలయ్యారని వాపోయారు హరీశ్ రావు. పచ్చ పార్టీలో ఉన్నప్పుడు సోనియా బలిదేవత అని మూడు రంగుల జెండా పట్టగానే దేవత అయ్యారని గుర్తు చేశారు అవసరమైతే కాళ్ళు పట్టుకోవటం.. తర్వాత కాళ్ళు గుంజటం ముఖ్యమంత్రి నైజమని విమర్శించారు. రాళ్ళు వేయటం పువ్వులు వేయటంలో కూడా సిఎం దిట్టని ఒంటికాలిపై లేచారు హరీశ్ రావు

సమగ్ర సర్వేపై అప్పట్లో విమర్శలు చేసిన రేవంత్ రెడ్డి ఇప్పుడు అడ్డమైన ప్రశ్నలు వేయటం లేదా అని ప్రశ్నించారు. కూల్చివేతల విషయంలో ఆనాడు ఏం మాట్లాడారని, . ఇప్పుడు ఏం చేస్తున్నారని నిలదీశారు. నాడు మద్యం వద్దని మాట్లాడారని ఇప్పుడు మద్యమే ప్రభుత్వానికి మాద్యమైందన్నారు. ఎవరు తాగుబోతుల తెలంగాణ చేస్తున్నారో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని హరీష్ రావు అన్నారు.

రేవంత్ రెడ్డిలో అపరిచితుడు..

రేవంత్ రెడ్డి ఏడాది పాలన.. మోసం దగా.. వంచనకు నిలువెత్తు నిదర్శనమని అన్నారు హరీశ్ రావు. . సీఎం భాషతో పిల్లలు చెడిపోతారని తల్లిదండ్రులు భావిస్తున్నారని అన్నారు. నక్సలైట్లు ఉండాలని గతంలో చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు వద్దు అంటున్నారని అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణలో మూడో ఫేక్ ఎన్‌కౌంటర్ జరిగిందని ఆరోపించారు.

ఫార్మాసిటీ కాదని లెఫ్ట్ పార్టీల నేతలకు చెప్పి ఇప్పుడు మాట మార్చారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నోటికి మెక్కాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అపరిచితుడని అన్నారు. రైతు బరోసా ఒక పంటకు కాదని రెండు పంటలకు ఇవ్వాలని అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ పేరుతో ప్రజాస్వామ్య హననం జరుగుతోందని దుయ్యబట్టారు.

సిఎంఆర్ఎఫ్‌లో సరికొత్త రికార్డు

ఏడాదిలోనే రూ.830 కోట్ల సాయం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఔదార్యం

పేదలను ఆదుకునేందుకు నేనున్నానంటూ అభయ హస్తం

1.66 లక్షల కుటుంబాలను ఆదుకున్న ప్రజా ప్రభుత్వం

పుట్టుకతో వినికిడి లోపం ఉన్న చిన్నారులకు పునర్జన్మ

గతంలో సీఎంఆర్ఎఫ్ లో జరిగిన అవకతవకలకు చెక్

హైదరాబాద్ : ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం%ొ%అత్యవసర వైద్య చికిత్స అవసరమైతే సాయం అందించటంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త రికార్డు నెలకొల్పారు. అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే దాదాపు రూ.830 కోట్లు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి విడుదల చేశారు. రాష్ట్రంలోని 1,66,000 పేద, మధ్యతరగతి కుటుంబాలు సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ధి పొందాయి. 2018 నుంచి 2023 వరకు ఐదేళ్లలో అప్పటి ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.2400 కోట్ల సాయం అందించింది. సగటున ఏడాదికి రూ.480 కోట్లు ఖర్చు పెడితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే రూ.830 కోట్లు సాయం అందించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు.ప్రజలకు ఆపదలు వచ్చినా, విపత్తులు సంభవించినా ఆదుకునేందుకు నేనున్నానంటూ అభయ హస్తం అందించారు. ఈ ఏడాది ఇచ్చిన రూ.810 కోట్లలో రూ.590 కోట్లు సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందించడం గమనార్హం. ఆరోగ్య శ్రీ పరిధిలో లేని చికిత్సలు, ఆర్థిక స్థోమత లేని పేద కుటుంబాలకు ఖరీదైన వైద్యం అవసరమైతే ప్రజా ప్రతినిధుల సిఫారసు మేరకు ప్రభుత్వం ఈ సాయం అందిస్తుంది. కొన్ని వ్యాధులకు జిల్లా స్థాయిలో అవసరమైన వైద్య చికిత్స సదుపాయం అందుబాటులో లేక హైదరాబాద్ లోని పెద్ద ఆసుపత్రులను ఆశ్రయిస్తారు.

ఖరీదైన వైద్యం చేయించుకునే స్తోమత లేక ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలతో ముందుగానే సీఎం సహాయ నిధిని ఆశ్రయిస్తారు. అలాంటి సందర్భాల్లో నిమ్స్‌తో పాటు ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రి, నిలోఫర్, ఈఎన్‌టీ, ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల్లో చికిత్సలకు అయ్యే అంచనా ఖర్చును ప్రభుత్వమే భరిస్తుంది. సీఎం సహాయ నిధి నుంచి సంబంధిత ఆసుపత్రికి ఎల్వోసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) జారీ చేస్తుంది. ఈ ఎల్‌వోసీల జారీలోనూ సీఎం తన ఉదారతను చాటుకున్నారు. ఈ ఏడాదిలోనే 13 వేల మందికి ఎల్ వోసీ లు జారీ చేసింది. సుమారు రూ. 240 కోట్ల ఎల్‌వోసీలు మంజూరు చేశారు. ఇందులో అత్యధికంగా చిన్న పిల్లలకు అవసరమయ్యే ఆపరేషన్లు, చికిత్సలకు కేటాయించారు.ఎల్వోసీల జారీవేగవంతం : ప్రాణాపాయంలో ఎవరున్నా సరే వైద్య చికిత్స అత్యవసరమని గుర్తించిన ప్రజా ప్రభుత్వం ఎల్వోసీల జారీని వేగవంతం చేసింది. దరఖాస్తు చేసుకున్న 24 గంటల్లోనే ఎల్వోసీ ఇచ్చే ఏర్పాట్లు చేసింది. ఒక్కరోజు కూడా ఆలస్యం చేయవద్దని, ఆదివారంతో పాటు సెలవు దినాల్లో కూడా ఎల్‌వోసీలు క్లియర్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ నిధులకు కూడా అవినీతి చీడ పట్టుకుంది. పేదల పేరిట మెడికల్ బిల్లులు సృష్టించి నిధులను దిగమింగే దందా వెలుగులోకి వచ్చింది. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎంఆర్ఎఫ్ అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వేసింది. పారదర్శకంగా సీఎంఆర్ఎఫ్ దరఖాస్తులను కూడా ఆన్‌లైన్ లోకి తెచ్చింది.మధ్యవర్తులు, దళారుల ప్రమేయం లేకుండా నేరుగా దరఖాస్తుదారులే తమ సీఎంఆర్ఎఫ్ సాయం ఏ దశలో ఉందో, ఎప్పటికప్పుడు స్టేటస్ తెలుసుకునేలా ఆన్‌లైన్ వ్యవస్థను రూపొందించారు. గతంలో కొందరు ప్రజాప్రతినిధుల ఆఫీసుల్లో పని చేసిన సిబ్బంది సీఎంఆర్ఎఫ్ చెక్కులు తమ ఖాతాల్లో వేసుకున్నారు. అటువంటి లొసుగులకు అడ్డుకట్ట వేసేందుకు ఏకంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులపై లబ్దిదారుల పేర్లతో పాటు వారి బ్యాంక్ ఖాతా నంబర్‌ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముద్రిస్తోంది. హాస్పిటల్స్ వెరిఫికేషన్ ప్రక్రియను కఠినతరం చేసి, దొంగ బిల్లులతో సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేయడాన్ని నిరోధించింది. నిజమైన అర్హులకు మాత్రమే సీఎం సహాయ నిధి అందే ఏర్పాట్లు చేసింది.ఆ పిల్లలకు పునర్జన్మ : పుట్టుకతోనే ఈఎన్‌టీ(మూగ, చెవుడు) సమస్యలతో పుట్టే పిల్లలకు 6 ఏండ్ల లోపల శస్త్రచికిత్సలు చేయించాల్సి ఉంటుంది. అవసరమైన వినికిడి పరికరాలు అమర్చాల్సి ఉంటుంది. లేకుంటే వారు జీవితాంతం మూగ వారిగా ఉండిపోవాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. ఈ ఆపరేషన్ల ఖరీదు లక్షల్లో ఉండడంతో పేద కుటుంబాలకు చెందిన పిల్లలు ఆపరేషన్లు చేయించుకోలేకపోతున్నారు. అలాంటి పిల్లలు జీవితాంతం చెవులు వినపడక, మాటలు రాని అభాగ్యులుగా ఉంటున్నారని తొలి సమీక్ష సమావేశాల్లోనే వైద్యారోగ్య శాఖ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లింది.స్పందించిన ముఖ్యమంత్రి తెలంగాణలో భవిష్యత్తు తరాల్లో చెవిటి, మూగ పిల్లలు ఉండకూడదని, అటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా ఎంత ఖర్చయినా ప్రభుత్వమే అలాంటి పిల్లలకు ఛికిత్సలు చేయాలని ఆదేశించారు. ఎల్‌వోసీలు ఇచ్చి అటువంటి పిల్లలను ఆదుకోవాలని ఆదేశించారు. ఈ ఏడాది ఇప్పటివరకు సుమారు 87 మంది పిల్లలకు ఎల్‌వోసీ ఇచ్చి ఆపరేషన్లు ఇచ్చారు. ఇది తమ పిల్లలకు రేవంత్ రెడ్డి ఇచ్చిన పునర్జన్మ అని పిల్లల తల్లిదండ్రులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు

కుమారుడికి బైడన్ క్షమాభిక్ష

వాషింగ్టన్ – తుపాకీ అక్రమంగా కొన్నారని, ఆదాయపన్ను చెల్లింపు విషయంలో అక్రమాలకు పాల్పడ్డారని అమెరికా అధ్యక్షుడు బైడన్ కుమారుడు హంటర్ పై పోలీసులు గతంలో కేసులు నమోదు చేశారు. విచారణ తర్వాత కోర్టు హంటర్ ను దోషిగా తేల్చింది. అయితే, శిక్ష మాత్రం ఖరారు చేయలేదు. ఈ కేసులకు సంబంధించి తాను కల్పించుకోబోనని గతంలో పేర్కొన్నప్రెసిడెంట్ బైడెన్ తాజాగా హంటర్ కు క్షమాభిక్ష ప్రసాదించారు. దీంతో హంటర్ కు శిక్ష పడే అవకాశం లేదు. కాగా, అధ్యక్ష హోదాలో కొడుకుకు క్షమాభిక్ష ప్రసాదిస్తూ బైడెన్ తీసుకున్న నిర్ణయాన్ని ట్రంప్ తప్పుబట్టారు. ప్రెసిడెంట్ జో బైడెన్ తన అధికారాన్ని దుర్వినియోగం చేసి కొడుకు హంటర్ బైడెన్ కు క్షమాభిక్ష పెట్టారని కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విమర్శించారు. బైడెన్ నిర్ణయం పూర్తిగా న్యాయ విరుద్ధమని ఆరోపించారు. క్రిమినల్ కేసుల నుంచి కొడుకును తప్పించేందుకు అమెరికా రాజ్యాంగం కల్పించిన అధికారాలను బైడెన్ దుర్వినియోగపరిచారని మండిపడ్డారు. హంటర్ కు క్షమాభిక్ష ప్రసాదించినట్లే క్యాపిటల్ హిల్ దాడి కేసులో బందీలను విడుదల చేయలేదేమని నిలదీశారు.

ఫుట్ బాల్ మ్యాచ్ సందర్భంగా ఫ్యాన్స్ మధ్య గొడవ.. గినియాలో వంద మంది మృతి

- రిఫరీ నిర్ణయంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఫ్యాన్స్ - మైదానంలోకి చొరబడి మరీ కొట్లాడుకున్న అభిమానులు

- మార్చురీ నిండిపోవడంతో ఆసుపత్రి వరండాలో మృతదేహాలు

గినియాలో ఓ ఫుట్ బాల్ మ్యాచ్ సందర్భంగా జరిగిన గొడవ వందమందికి పైగా అభిమానుల ప్రాణాలు తీసింది. స్టేడియంతో పాటు సిటీ మొత్తం ఉద్రిక్తంగా మారింది. మ్యాచ్ రిఫరీ తప్పుడు నిర్ణయం తీసుకున్నారని ఆరోపిస్తూ అభిమానులు మైదానంలోకి చొరబడి గొడవపడ్డారు. రెండు జట్ల అభిమానులు చొచ్చుకు రావడంతో స్టేడియం కాస్తా రణరంగంగా మారింది. తొక్కిసలాట, కొట్లాటలతో చాలామంది అభిమానులు చనిపోయారు. మైదానంలో, స్టేడియం ఆవరణలో కిందపడ్డ వారిని వెంటనే ఆసుపత్రికి తరలించగా.. అందులో చాలామంది అప్పటికే చనిపోయారని వైద్యులు తెలిపారు. పశ్చిమ ఆఫ్రికా దేశం గినియాలోని రెండో అతిపెద్ద నగరం జెరెకోర్ లో ఆదివారం చోటుచేసుకుందీ ఘోరం. మార్చురీ మొత్తం నిండిపోవడంతో మృతదేహాలను ఆసుపత్రి వరండాలో వరుసగా పడుకోబెట్టారు. కనుచూపుమేరలో మొత్తం డెడ్ బాడీలే ఉన్నాయని స్థానికుడు ఒకరు చెప్పారు. కనీసం వందమంది చనిపోయి ఉంటారని, గాయపడ్డ వారి సంఖ్య కూడా ఎక్కువేనని వైద్యులు తెలిపారు. కాగా, స్టేడియంలో గొడవకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. రణరంగంగా మారిన స్టేడియం నుంచి ప్రాణభయంతో జనం పరుగులు పెట్టడం ఇందులో కనిపిస్తోంది. గినియా సైనిక పాలకుడు మామాడి డౌంబోయా గౌరవార్థం నిర్వహించిన ఫుట్ బాల్ టోర్నమెంట్ లో ఈ విషాదం చోటుచేసుకుందని స్థానిక మీడియా వెల్లడించింది.

నక్సల్స్ మృతదేహాలను వారి బంధువులకు చూపండి : హైకోర్టు ఆదేశం

హైదరాబాద్ : ములుగు జిల్లాలో నిన్న జరిగిన మావోయిస్టుల ఎన్ కౌంటర్ పై పౌరహక్కుల సంఘం నేడు హై కోర్టులో నేడు లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది..దీనిపై నేడు విచారణ జరిగింది. పోలీసులు బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని పౌరహక్కుల సంఘం తరఫు న్యాయవాది వాదించారు. భోజనంలో మత్తు పదార్థాలు కలిపి మావోయిస్టులను కస్టడీలోకి తీసుకున్నారని తెలిపారు. ఆ తర్వాత చిత్రహింసలకు గురిచేసే కాల్చి చంపారన్నారు న్యాయవాది . మావోయిస్టుల మృతదేహాలపై తీవ్ర గాయాలున్నాయన్న న్యాయవాది.. మృతదేహాలను కనీసం కుటుంబ సభ్యులకు చూపించకుండా పోస్టుమార్టం కోసం తరలించారన్నారు. ఎన్‌హెచ్‌ఆర్‌సీ నిబంధనలకు విరుద్ధంగా పోలీసులు వ్యవహరించారన్నారు.

దీనిపై ప్రభుత్వ న్యాయవాది తన వాదన వినిపిస్తూ, అడవిలో పోలీసుల భద్రత దృష్ట్యా మృతదేహాలను వెంటనే ములుగు ఆస్పత్రికి తరలించామన్నారు.. కాకతీయ మెడికల్ కళాశాలకు చెందిన వైద్య నిపుణుల ఆధ్వర్యంలో పోస్టుమార్టం నిర్వహించారన్నారు. ఈ ప్రక్రియను మొత్తం వీడియో తీశారని కోర్టుకు దృష్టికి తెచ్చారు. ఇరువైపుల వాదనల విన్న న్యాయస్థానం అయితే మృతదేహాలను రేపటి వరకు మార్చురీలో భద్రపర్చాలని పోలీసులకు ఆదేశం ఇచ్చింది. మృతదేహాలను కుటుంబ సభ్యులకు, బంధువులకు చూపించాలని పేర్కొన్న కోర్టు తదుపరి విచారణ రేపటికి వాయిదా వేసింది.

చంద్రబాబుతో పవన్ కల్యాణ్ భేటి.. రాజ్యసభ అభ్యర్థుల ఎంపికపై చర్చ

అక్కడ అక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. పవన్. రేషన్ బియ్యం విదేశాలకు తరలించే కుంభకోణంలో చాలా మంది పెద్దలున్నారని చెప్పుకొచ్చారు. దీనిపై అధికారుల నుంచి సమగ్ర నివేదిక వచ్చిన అనంతరం ఒక నిర్ణయం తీసుకుందామని చంద్రబాబు పవన్ కు చెప్పినట్లు సమాచారం.

ఇటీవల సోషల్ మీడియా కేసులపై పోలీసులు తీసుకుంటున్న చర్యలపై ఇరువురు నేతలు చర్చించారు. దీనిపై మరింత కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఇటు చంద్రబాబు, అటు పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. కాగా రాష్ట్ర మంత్రివర్గ సమావేశాన్ని ఒక రోజు ముందే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 4న ఈ భేటీ జరగాలి. తాజాగా మంగళవారం జరపాలని నిర్ణయించారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.

3వ తేదీ ఉదయం 11 గంటలకు సచివాలయంలో కేబినెట్ సమావేశం జరుగుతుందని.. అధికారులు తమ శాఖలకు సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేసి.. జీఏడీకి పంపించాలని ఆదేశించారు.

గృహజ్యోతితో పేదల ఇళ్లలో వెలుగులు

నిర్మించిన కోకాకోలా గ్రీన్ ఫీల్డ్ ప్లాంట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు ప్రారంభించారు. . ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, కోకాకోలా ప్రతినిధులు పాల్గొన్నారు. ప్లాంట్‌ను ప్రారంభించిన అనంతరం అంతా కలియదిరిగారు. కూల్ డ్రింక్ తయారీ వివరాలను అక్కడి వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కంపెనీ యాజమాన్యానికి ఆల్ ది బెస్ట్ చెప్పారు రేవంత్ .పేదలపై కరెంట్ బిల్లు భారం తప్పించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం 'గృహజ్యోతి' పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ పథకం కింద నెలకు 200 యూనిట్ల లోపు విద్యుత్ ను వినియోగించే కుటుంబాలకు ప్రభుత్వం ఉచితంగా కరెంట్ అందిస్తోంది. దీంతో ఆయా కుటుంబాలకు కరెంట్ బిల్లు చెల్లించే అవసరం తప్పింది. ఆమేరకు కుటుంబాలపై భారం తగ్గింది. ఈ పథకంపై తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తికర ట్వీట్ చేశారు.పేదల ఇంట విద్యుత్ వెలుగులు పంచాలన్న ప్రజా ప్రభుత్వ సంకల్పం సత్ఫలితాలను ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. గృహజ్యోతి పథకం కింద కేవలం హైదరాబాద్ లోనే 10.52 లక్షల కుటుంబాలు లబ్ది పొందుతున్నాయని సీఎం చెప్పారు. ఈ పరిణామం హర్షణీయం అని పేర్కొన్నారు. సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ గా ఇందిరమ్మ పాలన నిలుస్తోందని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.ఆరోగ్య ఉత్సవాలకు నేడు శ్రీకారం చుట్టారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. దీనిలో భాగంగా ఎన్టీఆర్ మార్గ్ లోని హెచ్ ఎండీఏ గ్రౌండ్స్ నుండి 213 అంబులెన్సు లను ప్రారంభించారు రేవంత్. 108 కోసం 136 అంబులెన్స్ లు, 102 కోసం 77 అంబులెన్స్ లకు జెండా ఊపారు . ఈ కార్యక్రమం లో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి దామోదర రాజ నరసింహ, హైద్రాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్.. ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా 16 నర్సింగ్ కళాశాలలను కూడా వర్చువల్ గా ప్రారంభించారు రేవంత్. దీంతో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సంఖ్య 37 కి చేరింది. అలాగే 28 పారామెడికల్ కాలేజీలను వర్చువల్ గా ప్రారంభించిన రేవంత్ ఇదే సమయంలో 32 మైత్రి ట్రాంజెండర్ క్లినిక్స్ లను కూడా ప్రారంభించారు. అలాగే 422 మంది అసిస్టెంట్ సివిల్ సర్జన్ లకు నియామక పత్రాలు అందజేసారు .

ఆరోగ్య ఉత్సవాలకు నేడు శ్రీకారం చుట్టారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. దీనిలో భాగంగా ఎన్టీఆర్ మార్గ్ లోని హెచ్ ఎండీఏ గ్రౌండ్స్ నుండి 213 అంబులెన్సు లను ప్రారంభించారు రేవంత్. 108 కోసం 136 అంబులెన్స్ లు, 102 కోసం 77 అంబులెన్స్ లకు జెండా ఊపారు . ఈ కార్యక్రమం లో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి దామోదర రాజ నరసింహ, హైద్రాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్.. ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా 16 నర్సింగ్ కళాశాలలను కూడా వర్చువల్ గా ప్రారంభించారు రేవంత్. దీంతో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సంఖ్య 37 కి చేరింది. అలాగే 28 పారామెడికల్ కాలేజీలను వర్చువల్ గా ప్రారంభించిన రేవంత్ ఇదే సమయంలో 32 మైత్రి ట్రాంజెండర్ క్లినిక్స్ లను కూడా ప్రారంభించారు. అలాగే 422 మంది అసిస్టెంట్ సివిల్ సర్జన్ లకు నియామక పత్రాలు అందజేసారు .

పాకిస్తాన్-బంగ్లాదేశ్ ఒక్కటవుతున్నాయా? అదే జరిగితే భారత్ పరిస్థితేంటి?

ఆగస్టులో బంగ్లాదేశ్ జాతి పితగా భావించే షేక్ ముజీబ్ రెహ్మాన్ విగ్రహాన్ని కూలదోసినప్పటి నుంచే... ఆయన నినాదాలు, ఆయన ఆశయాలు, ఆయన మార్గం అన్నింటినీ బంగ్లాదేశ్ మర్చిపోయినట్టే కనిపిస్తోంది. ఒకప్పుడు ఏ పాకిస్తాన్‌ను కాదని భారత్ సాయంతో స్వతంత్రం సంపాదించుకుందో.. ఇప్పుడుసరిగ్గా ఈ డిసెంబర్ 16 నాటికి బంగ్లాదేశ్ అనే ఒక కొత్త దేశం ఏర్పడి 53 ఏళ్లు పూర్తవుతాయి. పాకిస్తాన్ నుంచి విడిపోయి బంగ్లాదేశ్ ఏర్పడటానికి భారత్ కారణం అన్న సంగతి బహుశా చరిత్ర చదువుకున్న ఈ తరానికి లేదా చరిత్రపై ఆసక్తి ఉన్న వారికి తప్ప 3 పదులు నిండిన వాళ్లకు పెద్దగా తెలియకపోయి ఉండొచ్చు. కానీ ఇప్పుడు అదే బంగ్లాదేశ్ భారత్‌ను పక్కన పెట్టేసి%ొ% పొరుగునున్న వారి పాత శత్రువు.. మనకు చిరకాల శత్రువు అయిన పాకిస్తాన్‌తో చేతులు కలుపుతోంది. దేశంలో 11 శాతం మంది ఉన్న హిందూ మైనార్టీలపై దాడులు చేస్తూ వారిని భయకంపితుల్ని చేస్తోంది. అలాంటిదేం లేదని%ొ% హిందువులకు పూర్తి రక్షణ ఇస్తున్నామని ఆ దేశ తాత్కాలిక అధ్యక్షుడు మహమ్మద్ యూనస్ చెబుతున్నప్పటికీ ఇస్కాన్ ప్రతినిధి చిన్మయ్ దాస్ అరెస్ట్.. ఆ తర్వాత పరిణామాలు చూస్తున్న వారికి ఆయన మాటలు వట్టి గాలి మాటలే అన్న విషయం చాలా స్పష్టంగా అర్థమైపోతోంది.ఆగస్టులో బంగ్లాదేశ్ జాతి పితగా భావించే షేక్ ముజీబ్ రెహ్మాన్ విగ్రహాన్ని కూలదోసినప్పటి నుంచే%ొ% ఆయన నినాదాలు, ఆయన ఆశయాలు, ఆయన మార్గం అన్నింటినీ బంగ్లాదేశ్ మర్చిపోయినట్టే కనిపిస్తోంది. ఒకప్పుడు ఏ పాకిస్తాన్‌ను కాదని భారత్ సాయంతో స్వతంత్రం సంపాదించుకుందో.. ఇప్పుడు అదే బంగ్లాదేశ్ కొత్త ప్రభుత్వం ఆధ్వర్యంలో పాక్ పంచన ఉంటేనే సుఖంగా ఉంటుందని భావిస్తున్నట్టు అర్థమవుతోంది. కొద్ది వారాల క్రితం జరిగిన ఓ సంఘటన అందుకు సాక్ష్యం అని చెప్పొచ్చు. 53 ఏళ్ల బంగ్లాదేశ్ చరిత్రలో తొలిసారిగా పాకిస్తాన్‌లోని కరాచీ పోర్టు నుంచి బంగ్లాదేశ్‌లోని చిట్టగ్రామ్ పోర్టుకు ఓ కార్గో నౌక వచ్చింది. స్వతంత్ర బంగ్లాదేశ్ చరిత్రలో పాకిస్తాన్‌తో నేరుగా మారిటైం కనెక్షన్ ఏర్పడటం ఇదే తొలిసారి. 1971లో వేలాది మంది మరణాలకు ఏ దేశమైతే కారణమైందో ఇప్పుడు అదే దేశంతో గతాన్ని మర్చిపోయి చేతులు కలుపుతోంది యూనిస్ ప్రభుత్వం. ఇది బంగ్లాదేశ్–పాకిస్తాన్ సంబంధాల మధ్య ఇటీవల వచ్చిన స్పష్టమైన మార్పునకు నిదర్శనం. అంతే కాదు.. సెప్టెంబర్లో న్యూయార్క్‌లో జరిగిన %ఖచీ+ూ% సమావేశాలు జరుగుతున్నప్పుడు బంగ్లాదేశ్ తాత్కాలిక అధ్యక్షుడు యునిస్ స్వయంగా పాకిస్తాన్ ప్రధాని షెహబాద్ షరీష్‌తో భేటీ అయ్యారు. భారత్–పాక్ దేశాల మధ్య నెలకొన్న అనిశ్చితి కారణంగా నిలిచిపోయిన సార్క్ ను మళ్లీ పునరుద్ధరించాలని కోరారు. అంతేకాదు ఈ భేటీ తర్వాత బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి మహ్మద్ తౌహిద్ హుస్సేన్ మరో అడుగు ముందుకేసి%ొ% రెండు దేశాల మధ్య సత్సంబంధాలను తాము కోరుకుంటున్నామని, 1971లో జరిగిన దారుణం పట్ల పాకిస్తాన్ క్షమాపణ చెప్పినట్టయితే అది సాధ్యమేనంటూ మరో అడుగు ముందుకేశారు. తాజా పరిస్థితుల్ని చూస్తుంటే నిన్న మొన్నటి వరకు షేక్ హసీనా ఇండియా పట్ల సానుకూలంగా ఉంటూ పాకిస్తాన్‌ను దూరం పెట్టగా.. ఇప్పుడు ఆ స్థానంలో ఉన్న యూనిస్ సర్కారు మాత్రం అందుకు పూర్తి విరుద్ధంగా వ్యవహరిస్తూ ఓ రకంగా భారత్‌కు సవాల్ విసురుతోంది. కొద్ది రోజులుగా బంగ్లాదేశ్ ప్రభుత్వం అతివాదుల్ని దగ్గర చేసుకోవడం, మిలటరీని మరింత శక్తిమంతగా చేసేందుకు ప్రయత్నిస్తుండటం, మైనార్టీలపై దాడులు ఇవన్నీ చూస్తున్న ఎవరికైనా బంగ్లాదేశ్ మళ్లీ గతానికి వెళ్లడానికి ప్రయత్నిస్తోందన్న విషయం స్పష్టంగా తెలుస్తోంది. జులైలో విద్యార్థులు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నప్పుడు సపోర్ట్ చేసిన మేథావులే ఇప్పుడు తప్పు చేశామా.. అని భావిస్తున్నారు. చూస్తుంటే నాడు విద్యార్థుల ముసుగులో జరిగిన ఒక ప్లాన్ ప్రకారం ఇస్లామిక్ జిహాదిస్టులు, ఉగ్రవాదులు సృష్టించిన అలజడి అన్న సంగతి అర్థమవుతోందని అంటున్నాబంగ్లాదేశ్ పరిణామాలు ఆ దేశ అంతర్గత వ్యవహారాలని ఇండియా వ్యాఖ్యానించినా, అక్కడి మైనారిటీల భద్రతపై మొదటి నుంచీ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలో స్థానిక అల్పసంఖ్యాక వర్గాల రక్షణ బంగ్లాదేశ్ సర్కారీ బాధ్యత అని తాజాగా పార్లమెంటులో భారత ప్రభుత్వం స్పష్టంచేసింది. వాస్తవానికి బంగ్లాలో మైనారిటీలను భద్రంగా చూసుకుంటామని లోగడ యూనస్ స్వయంగా మోదీకి ఫోన్ చేసి మరీ హామీ ఇచ్చారు. దాన్ని నిలబెట్టుకోవడం గురించి ఆయన పెద్దగా పట్టించుకుంటున్నట్టు కనిపించడం లేదు. పైగా, యూనస్ బాధ్యతలు చేపట్టాక బంగ్లాలో మతఛాందసవాద శక్తులు బలం పుంజుకొంటున్నాయన్న విశ్లేషణలు మరింతగా ఆందోళనకు గురి చేస్తున్నాయి.బంగ్లాదే

సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకుని ఎస్ఐ మృతి

ములుగు ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 02 :సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకుని ఎస్ఐ ప్రాణాలు విడిచిన విషాద ఘటన ములుగు జిల్లాలో సోమవారం ఉదయం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. వాజేడు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో రుద్రారపు హరీశ్ ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈ క్రమంలోనే ఏటూరు నాగారం మండల పరిధిలోని ముళ్లకట్ట బ్రిడ్జి సమీపంలో ఉన్న ఓ రిసార్ట్ లో హరీశ్ తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ప్రాణాలు విడిచాడు. ములుగు జిల్లాలో నిన్న ఉదయం జరిగిన భారీ ఎన్ కౌంటర్ తర్వాత వాజేడు ఎస్ఐ ఆత్మహత్య చేసుకోవడం కలకలం లేపుతుంది, ఉన్నత అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

నేటి నుంచి మావోయిస్టు వారోత్సవాలు

ములుగు ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 02 :నేటి నుంచి మావోయిస్టు వారోత్సవాలు సోమవారం నుం డి మావోయిస్టు పిఎల్ జిఏ వారోత్సవాలు జరగను న్నాయి. ప్రతి సంవత్సరం డిసెంబర్ 2- 8వ తేదీ వరకు వారం రోజులపాటు వారోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. భూపాలపల్లి జిల్లా కొయ్యూరు వద్ద జరిగిన ఎన్ కౌంటర్లో అప్పటి అగ్రనేతలు నల్లా ఆదిరెడ్డి, శీలం నరేశ్, ఎర్రంరెడ్డి సంతోశ్ రెడ్డి మృత్యువాత పడ్డారు. వారి గుర్తుగా వారోత్సవాలు నిర్వహిస్తారు. కాగా ఆదివారం జరిగిన ఏన్కౌంటర్ తో ఏజెన్సీలో హై అలర్ట్ నెలకొంది.

గంజాయి సాగు చేసిన నలుగురు అరెస్ట్

నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 02 :గంజాయి సాగుచేసిన విక్రయించిన కఠిన చర్యలు తప్పవని నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల అన్నారు. కడెం మండలంలోని అల్లంపల్లి శివారులో గంజాయి చావు చేస్తున్న నలుగురిని సోమవారం పట్టుకున్నారు కేసు నమోదు చేసిన అతి తెలిపారు 70 లక్షల విలువ చేసే దాదాపు 150 మొక్కలను ధ్వంసం చేసినట్లు వెల్లడించారు జిల్లాలో గంజాయి పై ఉక్కు పాదం మోపుతామన్నారు

ఆశలు పెండింగ్ డబ్బులు విడుదల చేయాలి

నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 02 : ఆశలకు లిప్రెసి పల్స్ పోలియో డబ్బులు విడుదల చేసిన తర్వాతే కొత్త సర్వేలు చేయించాలని కోరుతూ సోమవారం నిర్మల్ పట్టణంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం లో ఆశా కార్యకర్తలు వినతిపత్ర సమర్పించారు యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సుజాత మాట్లాడుతూ డిప్రెసి సర్వే కొరకు ప్రభుత్వం ట్రైనింగ్ ప్రారంభించిందని పెండింగ్ బిల్లులు చెల్లించాకే శిక్షణ ప్రారంభించాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ల పంపిణీ

కూకట్పల్లి (మన వెలుగు) డిసెంబర్ 02 :కూకట్ పల్లి నియోజక వర్గంలోని ఓల్డ్ బోయిన్పల్లి హస్మత్ పెట్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారు బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ మరియు సిర్సస్ ల్యాబ్స్ సంస్థ సహకారంతో ఉచితంగా ఎనిమిది కంప్యూటర్లను పంపిణీ చేశారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన కంప్యూటర్ ల్యాబ్ ను స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ తో కలిసి కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్న ముఖ్య ఉద్దేశంతో విద్యార్థులకు కంప్యూటర్లు అందిస్తున్నట్లు తెలిపారు. 2024బి25 లో పదవ తరగతి పరీక్ష రాసే విద్యార్థులు 10 గ్రేడ్ పాయింట్లతో పూర్తిస్థాయిలో ఉత్తీర్ణత సాధిస్తే ఒక్కో విద్యార్థిని లక్ష రూపాయల చొప్పున ఇస్తానని ప్రకటించారు. విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం అందించాలన్న ముఖ్య లక్ష్యంతో ముందుకు వస్తున్న బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్,సిర్సస్ ల్యాబ్స్ సంస్థను కృష్ణా పొడిశెట్టి, వెంకటేష్, ప్రేమ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల స్థితిగతులను మెరుగుపరిచి వారికి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు., కార్పొరేటర్ ముద్దము నరసింహ యాదవ్, నరేందర్ గౌడ్, ఎజాజ్ బాయి, జంగయ్య, మక్కల నర్సింగ్, ఇర్ఫాన్, హరినాథ్ పాల్గొన్నారు.

ప్రజా ఆశీర్వాదంతో గెలిచి ప్రజలను మోసం చేస్తావా

రేవంత్ రెడ్డి పై మండిపడ్డ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బిజెపి ఆధ్వర్యంలో చార్జి షీట్ విడుదల

నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 02 :ప్రజా ఆశీర్వాదంతో ఎన్నికల్లో గెలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు మోసం చేస్తున్నారని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు.సోమవారం బైంసా పట్టణంలోని ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో బిజెపి కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలపై ఛార్జ్ షీట్ ను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలగొట్టి బడుగు బలహీన వర్గాల వారికి మోసం చేశారన్నారు. మూసి ప్రక్షాళన అంటూ, ఆర్ఆర్ టాక్స్ పేరుతో రేవంత్ రెడ్డి వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు. కాళేశ్వరం పేరుతో కెసిఆర్ అవినీతి చేస్తే హైడ్రా, మూసి ప్రక్షాళన పేరుతో రేవంత్ అవినీతికి పాల్పడుతున్నా రన్నారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా అబద్దాలతో కాలం వెళ్లదీస్తు నారన్నారు. రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి సీటులో కూర్చుని అర్హత లేని లేదని తక్షణమే పదవి నుండి వైదొలగాలని డిమాండ్ చేశారు. కొడంగల్ లో ఫార్మసిటీ పేరుతో గిరిజనులకు చెందిన 20 ఎకరాల భూమిని లాక్కునేందుకు ప్రయత్నిస్తున్నారని, గుంట భూమి ఇవ్వకుండా చూస్తామని బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేపడతామన్నారు. రైతు రుణమాఫీ ఇప్పటివరకు మాఫీ చేయకుండా రైతులను మోసం చేశారని, రైతు భరోసా ఇప్పటికీ ఇవ్వలేదని, ఇందిరమ్మ ఇల్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. మహారాష్ట్రలో లాడ్ కి బహన్ పేరుతో మహిళలకు 1500 రూపాయలు ఇస్తే, మహాలక్ష్మి పథకంతో నేలకు 2,500 ఇస్తానన్న సీఎం మాటలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. మహిళల వద్దకు వెళితే కాంగ్రెస్ నేతలకు వారే గుణపాఠం చెప్తారన్నారు.

మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి పై మండిపడ్డ పటేల్

ముధోల్ నియోజకవర్గం లో గుండెగాం వాసులు 18 సంవత్సరాలుగా పునరావాసం లేకుండా ఉంటే మాజీ ఎమ్మెల్యే విఠ ల్ రెడ్డి ఏం చేశారని ప్రశ్నించారు . 10 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉండి స్వార్థ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరిన విఠల్ రెడ్డి మాయ మాటలతో ప్రజలకు మోసం చేస్తున్నారన్నారు. బాసర ఆలయ అభివృద్ధికి 42 కోట్ల నిధులు తెచ్చామని మంత్రి సీతక్కముందు ఫోటోలకు ఫోజులు ఇచ్చి మాజీ ఎమ్మెల్యే చేతులు దులుపుకున్నారన్నారు. నెల రోజులు గడుస్తున్నా నిధుల జాడ లేదన్నారు. 2027లో పుష్కరాలు వస్తున్నాయని బాసర ఆలయాన్ని పునర్నిర్మాణం చేపట్టి అభివృద్ధి చేయాల్సిందిగా సూచించారు. తాను శాసనసభలో నియోజకవర్గానికి చెందిన అనేక సమస్యలను ప్రస్తావించడం జరిగిందని, బాసర త్రిబుల్ ఐటీ, గుండెగాం పునరావాసం, 28 ప్యాకేజీ పనుల విషయమై మాట్లాడమన్నారు. 28 ప్యాకేజీ పనులు పూర్తయితే నియోజకవర్గంలో 70 వేల

ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు.

ముధోల్ నియోజకవర్గానికి రానున్నవి మంచి రోజులు...

బిజెపి ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివక్ష చూపుతు, అభివృద్ధిని అడ్డుకుంటున్నా రని, ఈ విషయమై ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఫిర్యాదు చేయడం జరిగిందని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. బిజెపి ఎమ్మెల్యేలు ఎంపీలు అంతా కలిసి 30 నిమిషాల పాటు ప్రధానమంత్రికి సమస్యలు వివరించడం జరిగిందన్నారు. వచ్చే బడ్జెట్ తర్వాత కేంద్ర ప్రభుత్వం బిజెపి ఎమ్మెల్యేలు ఉన్నచోట పెద్ద మొత్తంలో నిధులు వెచ్చిస్తుందన్నారు. ఇక్కడ బిజెపి ఎమ్మెల్యేల నియోజకవర్గల్లో చూపుతూ, ఢిల్లీలో ప్రధానికి, కేంద్ర మంత్రులను కలుస్తూ నిధుల కోసం వంగి దండాలు పెడుతున్నారన్నారు.

ప్రభుత్వం వైఫల్యాలపై ఈనెల 5న భారీ బహిరంగ సభ...

రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై బిజెపి ఆధ్వర్యంలో నియోజకవర్గం అంతట నిరసనలు తెలిపి ఈనెల 5న ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు.సభకు బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద మొత్తంలో తరలిరావాలన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ రాజేష్ బాబు, జిల్లా సహ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పైడిపల్లి గంగాధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోపాల్ సర్దా, నారాయణరెడ్డి, తదితరులు ఉన్నారు.

ప్రజా పాలన విజయోత్సవ సన్నాహక సమావేశం

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో

సమావేశంలో పాల్గొన్న బండి రమేష్

కూకట్పల్లి (మన వెలుగు) డిసెంబర్ 02:ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని టిఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు తిప్పి కొట్టాలని కూకట్పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవ సన్నాహక సమావేశం నిర్వహించ తలపెట్టిన విషయం తెలిసిందే. ఈ మేరకు సోమవారం కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలనగర్ పార్టీకార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సుజాత మాట్లాడుతూ గత పది ఏళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచుకుతిన్నదని ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిందని ఆమె ధ్వజమెత్తారు. వాళ్ళు చేసిన రూ ఎనిమిది లక్షల కోట్ల అప్పుల కారణంగా ప్రతినెల కాంగ్రెస్ ప్రభుత్వం రూ.7వేల కోట్లు వడ్డీ చెల్లించాల్సి వస్తుందన్నారు ప్రస్తుతం టిఆర్ఎస్ పరిస్థితి సెలైన్ ఎక్కించాల్సిన స్థితిలో ఉందన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తుందన్నారు తాగుబోతు కెసిఆర్ ఇచ్చిన ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు సమావేశంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సైతం చెప్పుకోలేక పోతుందన్నారు రూ 21 వేల కోట్ల రైతు రుణమాఫీని చేసిన ప్రభుత్వం దేశంలోనే ఎక్కడా లేదన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్డును చివరికి బస్తాండ్లను అమ్మి పాలన సాగించే స్థితికి దిగజారి పోయిందన్నారు అప్పుల రాష్ట్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి మళ్లీ గాడిలో పెడుతున్నారన్నారు పేద విద్యార్థులను అడ్డం పెట్టుకొని టిఆర్ఎస్ కు అమ్ముడుపోయిన ఐపీఎస్ ప్రవీణ్ కుమార్ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూస్తే తగిన శాస్తి చేస్తామని హరివర్ధన్ రెడ్డి హెచ్చరించారు నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ పేదలకు అండగా కాంగ్రెస్ జెండా ఉంటుందని పదేళ్లు రాష్ట్రంలో అధికారంలో లేకపోయినా ప్రాణాలు వడ్డీ మరి పోరాటం చేసిన కాంగ్రెస్ కార్యకర్తలను పార్టీ ఎప్పుడూ గుర్తుంచుకుంటుందని వారికి సముచిత స్థానం లభిస్తుందన్నారు రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రతి కార్యకర్త పోరాడాలన్నారు నియోజకవర్గంలోని అన్ని కార్పొరేటర్ సీట్లను గెలుస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు కాంగ్రెస్ పాలనపై టిఆర్ఎస్ చేసే సోషల్ మీడియా తప్పుడు ప్రచారాన్ని అడ్డుకోవాలని సూచించారు గత ప్రభుత్వంలో చేసిన బిల్లులకు పనులకు అభివృద్ధి పనులకు ఆరోగ్యశ్రీ బిల్లులకు డబ్బులు చెల్లించలేని పరిస్థితి నెలకొంది అన్నారు కెసిఆర్ పేద ప్రజలను కేవలం ఓటు బ్యాంకు గానే చూశారని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదని దళితుడిని ముఖ్యమంత్రిని చేయలేదని యువతకు ఉద్యోగాలు ఇవ్వలేదని రమేష్ దశమెత్తారు. కాంగ్రెస్ పాలనపై చార్జిషీట్ వేస్తామని చెప్పిన కిషన్ రెడ్డి వ్యాఖ్యలపై ఆయన మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే ప్రతి వ్యక్తి అకౌంట్లో 15 లక్షలు ఇస్తామని ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన బిజెపి పై ముందుగా చార్జి షీట్ వేయాలని రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనపై వారం రోజులపాటు నియోజకవర్గంలోని ప్రతి డివిజన్లో పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలని డివిజన్ స్థాయి నాయకులకు రమేష్ పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాన్ని ఇంటింటికి తీసుకెళ్తామని రమేష్ పేర్కొన్నారు.పిసిసి కార్యదర్శి సత్యం శ్రీరంగం,ఏ, బి బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి ,తూము వేణు, మాట్లాడారు మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ,మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, గోపిశెట్టి రఘు, మరియు డివిజన్ అధ్యక్షులు మరియు డివిజన్ అధ్యక్షురాలు మరియు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భారతీయ పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా

- బేరి రామచందర్ యాదవ్

శేర్లింగంపల్లి (మనవెలుగు) డిసెంబర్ 02 :భారతీయ పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా అని సామాజిక సేవ రత్న, పరిగి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ అన్నారు.రతన్ టాటా మెమోరియల్ అవార్డు మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సామాజిక సేవ రత్న, పరిగి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం హైదరాబాద్ బాలా నగర్ లోని ఆడిటోరియం ఎఫిల్ లైఫ్ ఆర్ట్స్ క్రాఫ్ట్స్, కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ వారు ఎంతో మందికి ఉద్యోగాల కల్పనకై కృషి చేశారని, పేద ప్రజల ఆరోగ్యాల కోసం టాటా ట్రస్ట్ ద్వారా సేవలు అందించారు. ఎంతోమంది నిరుపేదలను చదివించినారు భారతదేశానికి గొప్ప గర్వకారణం రతన్ టాటా వారి అడుగుజాడల్లో మనమందరం నడవాలని, రతన్ టాటా దేశ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. కరోనా మహమ్మారి సమయంలో వందల కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ఇచ్చినారు స్వర్గీయ రతన్ టాటాని పురస్కరించుకుని రతన్ టాటా మెమోరియల్ అవార్డ్స్ పేరుతో "విద్య , వైద్య ,సామాజిక ,వాణిజ్య , పాత్రికేయ , సినీ సేవా రంగాలలో తమ సేవలందిస్తున్న సేవా తత్పరులను సత్కరించుకొని రతన్ టాటా స్మారక పురస్కారాలని అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. భారతీయ పారిశ్రామిక దిగ్గజం, సేవ మూర్తి భరతమాత ముద్దుబిడ్డ స్వర్గీయ రతన్ టాటా" ని పురస్కరించుకొని ఈఫిల్ లైఫ్ ఆర్ట్స్ క్రాఫ్ట్స్ కల్చరల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు "కలవకొలను శివరాం" మాట్లాడుతూ రతన్ టాటా కోట్లాది భారతీయ హృదయాలకు సీఈఓ అనే నినాదంతో నిర్వాహకుడు కే.శివరాం భావోద్వేకంతో రతన్ టాటాని స్మరించుకున్నారు, ఈ నినాదం కేవలం నా ఒక్కడిదే కాదు యావత్ భారతీయుల అందరిదీ అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా (ఎంఎస్ఎన్ఈ) జాయింట్ డైరెక్టర్ విజయ్

కుమార్,అసిస్టెంట్ డైరెక్టర్ దశరథ్,అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీధర్,ఆయుర్వేదిక్ డాక్టర్ జి.లక్ష్మీ,పొట్లూరి జగదీష్ తికిరికి విష్ణుమూర్తి, నందం రాంప్రసాద్, ఆలపాటి లక్ష్మీనారాయణ, ఏడిది సుధాకర్, ఫిలిం ప్రొడ్యూసర్ బాబ్జి,సినీ హీరో శ్రీచరణ్ ఎంతోమంది పారిశ్రామికవేత్తలు, పాత్రికేయులు, సామాజిక సేవామూర్తులు, మానవతావా దులు, టాటా వీరాభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం భారతదేశంలో మొట్టమొదటిసారిగా హైదరాబాద్ నుండి ప్రారంభం కావడం యావత్ తెలుగు ప్రజలందరూ గర్వించదగ్గ విషయమని అన్నారు.

నూతన ముఖ ద్వారంనీ ప్రారంభించిన ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి (మన వెలుగు) డిసెంబర్ 02:డివిజన్ పాపమ్మ కాలనీ లో కాలనీ ముఖ ద్వారం ప్రాంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని,కాలనీ ముఖద్వారం కాలనికి చిరునామాకు సంకేతంగా ఉపయోగపడుతుంది అని,కాలనీ కి గుర్తుగా తోడ్పడుతుంది అని , ప్రజలకు ఉపయోగకరంగా ఉంటది అని , పాపమ్మ కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని కాలనీ ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ,కాలనీ,ఆల్విన్ కాలనీ డివిజన్ ను శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కి శాయశక్తుల కృషి చేస్తానని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, అనిల్ రెడ్డి, జిల్లా గణేష్, మరేళ్ల శ్రీనివాస్, కాశినాథ్ యాదవ్, షౌకత్ అలీ మున్నా, మల్లేష్, నాగరాజు, ఖలీమ్, గణేషన్, కాలనీ వాసులు పాపమ్మ, రాంచందర్, వేలు, రాము, కృష్ణ, త్రినాథ్, వెంకటరావు, మాధవరావు, శ్రీను, కుమార్, నరేందర్, నందు, రామరాజు, జీవన్, రామకృష్ణ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

ఎంతోమంది నిరుపేదలను చదివించినారు భారతదేశానికి గొప్ప గర్వకారణం రతన్ టాటా వారి అడుగుజాడల్లో మనమందరం నడవాలని, రతన్ టాటా దేశ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. కరోనా మహమ్మారి సమయంలో వందల కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ఇచ్చినారు స్వర్గీయ రతన్ టాటాని పురస్కరించుకుని రతన్ టాటా మెమోరియల్ అవార్డ్స్ పేరుతో "విద్య , వైద్య ,సామాజిక ,వాణిజ్య , పాత్రికేయ , సినీ సేవా రంగాలలో తమ సేవలందిస్తున్న సేవా తత్పరులను సత్కరించుకొని రతన్ టాటా స్మారక పురస్కారాలని అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. భారతీయ పారిశ్రామిక దిగ్గజం, సేవ మూర్తి భరతమాత ముద్దుబిడ్డ స్వర్గీయ రతన్ టాటా" ని పురస్కరించుకొని ఈఫిల్ లైఫ్ ఆర్ట్స్ క్రాఫ్స్ కల్చరల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు "కలవకొలను శివరాం" మాట్లాడుతూ రతన్ టాటా కోట్లాది భారతీయ హృదయాలకు సీఈఓ అనే నినాదంతో నిర్వాహకుడు కే.శివరాం భావోద్వేకంతో రతన్ టాటాని స్మరించుకున్నారు, ఈ నినాదం కేవలం నా ఒక్కడిదే కాదు యావత్ భారతీయుల అందరిదీ అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా (ఎంఎస్ఎన్ఈ) జాయింట్ డైరెక్టర్ విజయ్ కుమార్,అసిస్టెంట్ డైరెక్టర్ దశరథ్,అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీధర్,ఆయుర్వేదిక్ డాక్టర్ జి.లక్ష్మీ,పొట్లూరి జగదీష్ తికిరికి విష్ణుమూర్తి, నందం రాంప్రసాద్, ఆలపాటి లక్ష్మీనారాయణ, ఏడిది సుధాకర్, ఫిలిం ప్రొడ్యూసర్ బాబ్జి,సినీ హీరో శ్రీచరణ్ ఎంతోమంది పారిశ్రామికవేత్తలు, పాత్రికేయులు, సామాజిక సేవామూర్తులు, మానవతావా దులు, టాటా వీరాభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం భారతదేశంలో మొట్టమొదటిసారిగా హైదరాబాద్ నుండి ప్రారంభం కావడం యావత్ తెలుగు ప్రజలందరూ గర్వించదగ్గ విషయమని అన్నారు.

నారాయణ కాలేజీలో మరో విద్యార్థి ఆత్మహత్య

హైదరాబాద్ (మన వెలుగు) డిసెంబర్ 02 :కళాశాల యాజమాన్యం వేధింపులతో మరో ఇంటర్ విద్యార్థి బలయ్యాడు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ లోని నారాయణ కళాశాలలో సోమవారం సాయంత్రం ఇంటర్ విద్యార్థి ఉరివేసు కొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కళాశాల సమీపంలోని ఓ ప్రైవేటు నర్సింగ్ హోమ్ తరలించగా విద్యార్థి అప్పటికే మృతి చెందాడని చెప్పడంతో ...విషయం వెలుగులోకి రాకుండా యాజమాన్యం చాకచక్యం గా విద్యార్థి మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలిం చినట్లు తెలుస్తోంది.వివరాల్లోకి వెళితే... ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ చదువు తున్న భానోత్ తనుష్ నాయక్ (16) అలియాస్ టింకు సోమవారం సాయంత్రం 4.30 గంటల ప్రాంతంలో బాత్రూంకని వెళ్లి బయటికి రావడం ఆలస్యం కావడం తో తోటి విద్యార్థులు గమనించి వెళ్లి చూడగా టింకు ఉరివేసుకొని ఉన్నట్లు సమాచారం.విషయం తెలుసుకున్న యాజమాన్యం హుటా హుటిన విద్యార్థిని సమీప ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే విద్యార్థి మృతి చెందాడని తెలియడంతో విద్యార్థి బంధువులకు, తల్లిదండ్రు లకు సమాచారం అందించారు. విద్యార్థి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. అయితే యాజమాన్యం వేధింపుల కారణంగానే తమ కుమారుడు చనిపోయాడని తల్లిదండ్రులు బంధువులు ఆరోపిస్తున్నారు. కళాశాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా ముందస్తుగా భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయించారు.

పద్మనాయక ఫంక్షన్ హాల్ కోసం కబ్జాచేసిన భూమిని ప్రభుత్వం స్వాదినం చేసుకోవాలి

స్వాదినం చేసుకున్న భూమిని గురుకులాలు, హాస్టల్స్ విద్యార్థుల కోసం కేటాయించాలి

కరీంనగర్ బ్యూరో (మన వెలుగు) డిసెంబర్ 02 :ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు పద్మనాయక ఫంక్షన్ హాల్ పై సోమవారం పిర్యాదు చేయడం జరిగింది. అనంతరం అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ.. పద్మనాయక ఫంక్షన్ హాల్ ఏలాంటి నిర్మాణ అనుమతులు లేవని ఆరోపించారు. దీనపై రెవిన్యూ, నగరపాలక సంస్థ అధికారులతో ఈ భూమి పై సమగ్ర విచారణ చేయగలణి డిమాండ్ చేశారు. ఒకవేళ ప్రభుత్వ భూమి అని తెలితే తక్షణమే ఈ భూమిని అద్దె భవనాలల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ గురుకులాలకు, హాస్టల్స్ విద్యార్థులకు స్వంత భవనాల కోసం కేటాయించాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఉన్న పద్మనాయక ఫంక్షన్ హాల్ లు గత కొన్ని సంవత్సరా లుగా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని ఫంక్షన్ హాల్స్ నిర్మించుకున్నారని ఆరోపించారు. ఈ ఫంక్షన్ హాల్ కు నగరపాలక సంస్థ నుండి ఎలాంటి నిర్మాణ అనుమతులు లేవు. ప్రభుత్వ భూమిని కొన్ని సంవత్సరాలు గా కబ్జా చేసి అక్రమంగా నిర్మాణం చేస్తున్న ఫంక్షన్ హాల్ లకు గౌరవ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ గారి నిధుల నుండి 30 లక్షలు కేటాయించడం అన్యాయం అన్నారు. తక్షణమే ఈ నిధులను వెనక్కు తీసుకోవాలని కోరారు. పద్మనాయక ఫంక్షన్ హాల్స్ కు మూడు హాల్స్ ప్రభుత్వ నిబంధనలు ప్రకారం మూడు హాల్స్ కు పార్కింగ్ స్థలం లేదు. ఫంక్షన్ హాల్కు పర్మిషన్, పార్కింగ్ స్థలం, ఫైర్ సేఫ్టీ వంటివి ఏమి లేవని అన్నారు. కానీ ఇవి ఏవి పట్టించుకోకుండానే ప్రభుత్వ యంత్రాంగం ప్రభుత్వం నుండి వచ్చిన నిధులు కేటాయించి పునరుద్ధరణ పనులు చేపట్టడం పట్ల అధికారుల తీరు పై అనేక అనుమానాలు వస్తున్నాయిణి అన్నారు.

పద్మనాయక ఫంక్షన్ హాల్స్ నిర్మాణం అనుమతులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పద్మనాయక ఫంక్షన్ హాల్స్ పై రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో సమగ్ర విచారణ చేయించాలని , ప్రభుత్వ భూమి అని తేలితే తక్షణమే ఆ భూమిని జిల్లాలో అద్దె భవనాలల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ గురుకులాలకు లేదా హాస్టల్స్ కు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ప్రశాంత్ కుమార్, బద్రినేత, నాయకులు మహేష్, రాము పాల్గొన్నారు.

పేదలకు సేవ చేయడం అభాగ్యులకు అండగా నిలవడం భిన్నత్వంలో ఏకత్వం హిర ఫౌండేషన్

కుల, మతాలకతీతంగా 250 మంది పేదలకు బ్లాంకేట్ల పంపిణీ

కరీంనగర్ బ్యూరో (మన వెలుగు) డిసెంబర్ 02 :పేదలకు సేవ చేయడం, అభాగ్యులను ఆదుకోవడమే లక్ష్యంగా హిర ఫౌండేషన్ కరీంనగర్ పనిచేస్తుందని ఆ సంస్థ మేనేజింగ్ ట్రస్టీ ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ తెలిపారు. సోమవారం కొత్తపల్లి హవేలీ మండలం చింతకుంట శాంతినగర్ గ్రామంలో ప్రాంతంలో హిర ఫౌండేషన్ వింటర్ ప్రాజెక్టు 2024 ద్వారా ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ ఆధ్వర్యంలో... హిందూ, ముస్లిం, క్రైస్తవ వర్గాలకు చెందిన దాదాపు 250 మందికి బ్లాన్కెట్లను చలికాలం దృష్ట్యా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ మాట్లాడుతూ హిర ఫౌండేషన్ కరీంనగర్ ద్వారా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రంజాన్ మాసంలో పేదలకు నిత్యవసర సరుకులతో పాటు, బట్టలు అందించడం, బక్రీద్ మాసాన్ని పురస్కరించుకొని మాంసం పంపిణీ కార్యక్రమం, శీతాకాలంలో పేదలకు బ్లాంకెట్ల పంపిణీ, గ్రామాల్లో అవసరం ఉన్న చోట మస్జీదుల నిర్మాణం, మిలదున్నబి మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా ఉచిత పుస్తకాల పంపిణీ, మహనీయ మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్రపై ఆధ్యాత్మిక సదస్సులను ఏర్పాటు చేసి ముస్లిం సమాజాన్ని చెడు మార్గం గుండా వెళ్లకుండా సన్మార్గంలో తీసుకువచ్చే విధంగా ప్రత్యేక ఆధ్యాత్మిక సదస్సులను ఏర్పాటు వంటి సేవా కార్యక్రమాలను ప్రతి ఏటా చేస్తున్నామని చెప్పారు. కుల మతాలకు అతీతంగా భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటి చెప్పడమే హిరా ఫౌండేషన్ లక్ష్యమని చెప్పారు. హిర ఫౌండేషన్ కరీంనగర్ కు దాతలు విరివిగా విరాళాలు అందించి, హిర ఫౌండేషన్ చేస్తున్న ఈ బృహత్తర

కార్యక్రమంలో పాలుపంచుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో చింతకుంట తాజా మాజీ ఎంపిటిసి బానోతు తిరుపతి నాయక్, కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బానోతు శ్రవణ్ నాయక్, హఫీస్ రిజ్వాన్ ఫలాహి, డాక్టర్ అబ్దుల్ ఖుద్దూస్, అహ్మద్ జైది, హిర ఫౌండేషన్ ప్రతినిధులు మహమ్మద్ రఫీ, హాఫిజ్ అహ్మద్ హిప్జి, కలీం శరీఫ్, ముఖరం, తదితరులు పాల్గొన్నారు.

సిఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా కమిషనరేట్ పోలీస్ అధికారులతో సీపీ సమీక్షా సమావేశం

అధికారులు సమన్వయంతో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా, కార్యక్రమం సజావుగా జరిగేలా చూడాలి

పోలీస్ కమీషనర్ శ్రీనివాస్

రామగుండం (మన వెలుగు) డిసెంబర్ 02 :డిసెంబర్ 04 న పెద్దపల్లిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కార్యక్రమం సజావుగా జరిగేలా అధికారులు సమన్వయం తో చర్యలు తీసుకోవాలని సీపీ పేర్కొన్నారు.సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ లో రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్, ఐజీ అధ్యక్షతన రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి డీసీపీ, ఏసీపీ లు, సీఐ లు ఎస్ఐ లతో బందోబస్త్ ఏర్పాట్లు, పార్కింగ్ స్థలాలు, విఐపి లు వచ్చే మార్గాలు, ప్రవేశ మార్గాలు, సభకు వచ్చే ప్రజల రాకపోకల సౌకర్యం, ట్రాఫిక్ మార్గ దర్శకాల పై, ప్రధాన రహదారులు, పార్కింగ్ ప్రత్యేక ప్రాంతాలు గుర్తింపు అనుగుణంగా ఏర్పా ట్లు, వివిధ శాఖల సమన్వయం, అత్యవసర పరిస్థితిలలో అంబులెన్స్, ఫైర్ సర్వీస్ గురించి, బందోబస్త్ విధులకు సంబందించిన డ్యూటీ చార్ట్ స్పష్టంగా కేటాయింపు, స్పెషల్ టీమ్ ల ఏర్పాట్లు తదితర అంశాలపై సమీక్షా సమావేశంలో అధికారులతో చర్చించి సలహాలు, సూచన లు, ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి డిసిపి చేతన ఐపిఎస్, మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ రమేష్, పెద్దపల్లి ఏసీపీ కృష్ణ, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవి

కుమార్, సిసిఎస్ ఏసీపీ వెంకటస్వామి, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, ఏ ఆర్ ఏసీపీ సుందర్ రావు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, సీఐ లు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని ధర్నా

నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 02 : సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరుతూ సోమవారం నిర్మల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు సోమవారం జిల్లా సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష వినతిపత్రం సమర్పించారు సర్పంచ్ల పదవీకాలం ముగిసి సంవత్సరమవుతున్న ప్రభుత్వ తమ బిల్లులు విడుదల చేయడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం స్పందించి వెంటనే బిల్లులు విడుదల చేయాలన్నారు

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ

నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) 02 :ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సోమవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక ఆర్డిఓ కార్యాలయం నుండి ప్రత్యేక ర్యాలీ నిర్వహించి ఎయిడ్స్ అవగాహన కల్పించారు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ ఆఫీసర్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధికి మందు లేదని నివారణ ఒక్కటే మార్గం కాబట్టి ఎయిడ్స్ పట్ల అందరూ అవగాహన పెంచుకోవాలని అన్నారు

ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 02 : బంగ్లాదేశ్లో ఇందులో పై జరుగుతున్న భౌతిక దాడులను నిర్విస్తూ శాంతియుతంగా హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక ఆర్డిఓ ఆఫీస్ ఎదురుగా ఈ నెల 4న ఉదయం 10 గంటలకు ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు బంగ్లాదేశ్లో హిందువులపై దాడిని ఖండిస్తున్నామని ప్రతి ఒక్కరు ఈ ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

పదవి విరమణ పొందిన హెూంగార్డును సన్మానించిన జిల్లా ఎస్పీ గౌష్ ఆలం

ఆదిలాబాద్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 02 :40 సంవత్సరముల పాటు సుదీర్ఘంగా పోలీసు వ్యవస్థకు సేవలందించి సోమవారం పదవీ విరమణ పొందుతున్న హెూంగార్డు ఎండి యావర్ అలీ ని సత్కరించిన ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ గౌష్ ఆలం . సోమవారం పదవి విరమణ పొందుతున్న హెూంగార్డును స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా పోలీసుల సమక్షంలో పూలమాల శాలువాతో సన్మానించి బహుమతి ప్రధానం చేసి సత్కరించారు. హెూంగార్డు ఎండి యావర్ అలీ 1984 సంవత్సరంలో ఆదిలాబాద్ జిల్లా హెూంగార్డుగా పోలీసు వ్యవస్థలోకి అడుగుపెట్టి సుదీర్ఘకాలంగా వివిధ అధికారుల వద్ద కుక్ గా విధుల నిర్వర్తించి అధికారుల ప్రశంసలను అందుకోవడం జరిగింది. సర్వీస్ నందు ఎలాంటి రిమార్కులు లేకుండా విధులను నిర్వర్తించి సక్రమంగా పదవి విరమణ పొందడం గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఎన్ చంద్రశేఖర్, సిబ్బంది రమేష్, అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఖర్జూరాన్ని ఎలా తినాలో 99 శాతం మందికి తెలియదు.. ఇలా తింటేనే ఆరోగ్యం..

చలికాలం ప్రారంభమైంది. రోజు రోజుకి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. ఇప్పటికే చలిగాలులు తీవ్రంగా ఉన్నాయి. చలిగాలులు, పొడి వాతావరణం కారణంగా చాలా మంది రోగాల బారిన పడే ప్రమాదముంది. చలికాలంలో జలుబు, దగ్గు, గొంతు నొప్పి వంటి అనే ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అందుకే చలికాలంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా తినే ఆహారంపై. ఈ సీజన్‌లో ఏది పడితే అది తింటే అనారోగ్యమే. అందుకే శీతాకాలంలో వచ్చే సీజన్‌లో వ్యాధుల్ని తట్టుకోవాలంటే కొన్ని ప్రత్యేక ఆహారాల్ని తినాలి.ఈ రోజుల్లో చాలా మంది డ్రై ఫ్రూట్స్ తింటున్నారు. అయితే, చలికాలంలో ఖర్జూరాన్ని తింటే మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అయితే, చాలా మంది ఖర్జూరాన్ని తింటున్నప్పటికీ.. వారికి తినే పద్ధతి తెలియడం లేదు. ఖర్జూరాన్ని ఎలా, ఎప్పుడు తింటే ఆరోగ్యానికి మంచి జరుగుతుందో ఇక్కడ తెలుసుకుందాం. ఖర్జూరం తినడానికి చాలా రుచిగా ఉంటాయి. అందుకే వీటిని చిన్న, పెద్ద తేడా లేకుండా చాలా మంది ఇష్టంగా తింటుంటారు. ఖర్జూరాలు తినడం వల్ల శరీరానికి ఎంతో మేలు జరుగుతుంది.

ఎడిటోరియల్

సంభాల్ మసీదు మితిమీరుతున్న న్యాయ వ్యవస్థ

పార్లమెంటు 1991లో రూపొందించిన ప్రార్థనా స్థలాల చట్టం (ప్రత్యేక నిబంధనలు) ప్రాధాన్యత ఏమిటో ఇటీవల సంభవించిన సంభాల్ మసీదు ఘటనలు, అయిదుగురు ముస్లిం యువకుల మరణాలు నొక్కిచెప్పాయి. ఏదైనా ప్రార్థనా స్థలం మార్పిడి (సెక్షన్3)ని ఆ చట్టం నిషేధిస్తున్నది. 'ఏదైనా ప్రార్థనా స్థలం 1947 ఆగష్టు 15వ తేదీన మత పరంగా ఎలాంటి స్వభావం కలిగివుందో దాని కొనసాగింపు' (సెక్షన్ 8) జరగాలని చెబుతున్నది. ఏ వ్యక్తి అయినా 'ఏ మత సంబంధమైన లేదా అందులో ఒక తరహాకు చెందిన ప్రార్థనా స్థలాన్ని గానీ లేదా అందులో కొంత భాగాన్ని కానీ అదే మతానికి సంబంధించిన మరో విశ్వాసానికి లేదా మరో మతానికి మార్చడం' కుదరదని చెప్పింది. రామ జన్మభూమి-బాబ్రీ మసీదు వివాదాన్ని మాత్రం ఈ చట్టం పరిధిలోకి తీసుకోకుండా మినహాయింపునిచ్చింది.2019లో అయోధ్య వివాదంపై వెలువడిన అయిదుగురు సభ్యుల ధర్మాసనం తీర్పు కూడా ప్రార్థనా స్థలాల చట్టం చెల్లుబాటును పునరుద్ఘాటించింది. ప్రస్తుతమున్న ప్రార్థనా స్థలాలకు వ్యతిరేకంగా ఎలాంటి దావాలను స్వీకరించడానికి లేదని ప్రకటించింది. అయితే 2022 మే నెలలో సుప్రీం కోర్టు వారణాసి లోని గ్యానవాపి మసీదు సర్వేకు అనుమతినిచ్చింది. ఒక ఆలయ శిథిలాలపై ఆ మసీదు నిర్మించబడిందని జిల్లా కోర్టులో దాఖలైన ఒక పిటిషన్ పేర్కొంది. అప్పుడు సిజెఐ గా వున్న చంద్రచూడ్ అధ్యక్షతనగల ధర్మాసనం సర్వేను కొనసాగించడానికి అనుమతినిచ్చింది. ఒక మత ప్రదేశం స్వభావం ఏమిటో కనుగొనడం 1991 చట్టం కింద నిషేధించబడలేదని అభిప్రాయపడింది. పిటిషన్‌దారుడు 1947 ఆగష్టు 15వ తేదీ నాటికి ఆ ప్రార్థనా స్థలం పరిస్థితి ఏమిటో తెలుసుకోవాలనుకుంటున్నారే గానీ చట్టం చెప్పిన ప్రకారం దాని స్వభావాన్ని మార్చడం లేదా మార్పిడి చేయడం జరగాలని కోరడం లేదని కూడా కోర్టు భావించింది.

సందేహాస్పదమైన ఈ తీర్పుతో ఎక్కడెక్కడ మసీదులు వున్నా వివాదాలు రగిలించేందుకు హిందూ మతతత్వ వాదులకు తలుపులు బార్లా తెరచినట్టయింది. గ్యానవాపి మసీదు సర్వే కోర్కె తర్వాత మధుర ఈద్గా మైదానంలోనూ అలాంటి కేసే రాగా జిల్లా కోర్టు సర్వేకు ఉత్తర్వునిచ్చింది. ఆ వరుసలో తర్వాత సంభాల్ వచ్చి చేరింది. 1526లో మొఘల్ యుగంలో నిర్మించిన ఈ మసీదుపై విష్ణుశంకర్ జైన్ అనే ఒక న్యాయవాది అభ్యర్థనపై నవంబరు 19న జిల్లా కోర్టు సర్వేకు అనుమతినిచ్చింది. అంతకు ముందు మధుర, వారణాసిలపై జిల్లా కోర్టులో పిటిషన్లు వేసింది కూడా ఈయనే. ఆ మసీదు రక్షిత కట్టడంగా వున్నప్పటికీ ఆ దరఖాస్తుకు వెంటనే అనుమతి లభించింది. దిగ్భ్రాంతి కలిగించేంత వేగంతో కోర్టు న్యాయవాదుల కమిటీని ఏర్పాటు చేసి ఆ రోజే సర్వే చేయాలని చెప్పింది. నవంబరు 29న సర్వే నివేదిక ఇవ్వాలన్నది. మసీదు కమిటీ వాదన సరిగా వినిపించడానికి కూడా సమయం ఇవ్వలేదు. మసీదు కమిటీ పూర్తి సహకారంతో సర్వే పూర్తయింది. అయితే నవంబరు 24న మరోసారి సర్వే చేయాలని సర్వే బృందం అక్కడకు చేరుకుంది. అయితే ఈసారి వారితో పాటు పోలీసులేగాక 'జై శ్రీరాం' అని నినాదాలిస్తూ భారీ జన సమూహం కూడా వచ్చింది. ముస్లింలు కూడా సమీకృతులయ్యారు. కొద్ది సేపట్లోనే పరిస్థితి అదుపు తప్పిపోయింది. రాళ్లు రువ్వడం లాఠీచార్జి, బాష్పవాయు ప్రయోగం కాల్పుల దాకా వెళ్లింది. తుపాకి తూటాలు తగిలి ముగ్గురు ముస్లిం యువకులు కాల్పుల్లో చనిపోగా మరో ఇద్దరు తర్వాత గాయాలతో మరణించారు. స్థానిక సమాజ్‌వాది పార్టీ ఎంపీ, ఆయన కుమారుడు అల్లర్లు, హింసాకాండ రెచ్చగొట్టారంటూ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి కోర్టుకు సమర్పించారు. ఉత్తర ప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వంలో ఏదో ఒక సాకుతో ముస్లింలపై దాడికి దిగడం పూర్తి స్థాయిలో సాగిపోతున్నది. కొద్ది వారాల కిందట బ%ఎ%రైచ్‌లో జరిగిన మత హింసాకాండ ముస్లింలపై నిర్బంధానికి దారితీసింది. డజన్ల కొద్ది ముస్లిం పురుషులను అరెస్టు చేశారు. హిందూత్వ సంస్థలు అనేక మసీదులను టార్గెట్ చేసుకుని లీగల్ వివాదాలను ప్రారంభించడానికి సిద్ధమవుతున్నాయి.సంభాల్‌లో 16వ శతాబ్ది నాటి మసీదు వివాదం రగిలించేందుకు జరిగిన ప్రయత్నాలకు నాయ వ్యవస్థ కుమ్మక్కు దోహదపడింది. యు.పి లోని స్థానిక కోర్టులలో (వారణాసి, మధుర తర్వాత ఇప్పుడు సంభాల్ లో) మనం చూసింది ఒక క్రమపద్ధతిలో సాగుతున్నదే. హిందూ ఆధిక్యత నెలకొల్పడం కోసం శతాబ్దాల నాటి మసీదులను రణరంగాలుగా మార్చడం. ఇందులో అత్యంత ఆందోళనకరమైన అంశమేమంటే సాక్షాత్తూ సుప్రీం కోర్టు జస్టిస్ చంద్రచూడ్ నాయకత్వంలో అవకాశం కల్పించడం. అందుకోసం అంతకు ముందు తనే అందరూ అమలు చేయాలని ఆదేశించిన చట్టాన్ని బేఖాతరు చేయడం. వినాశకరమైన ఈ పంథాను వెనక్కు కొట్టాలంటే సుప్రీం కోర్టు తక్షణం జోక్యం చేసుకోవాలి. ఒక ప్రార్థనా స్థలంలో 1947 ఆగష్టు 15వ తేదీ తర్వాత ఎలాంటి న్యాయ వివాదాలకు అవకాశం లేదని చెబుతున్న ప్రార్థనా స్థలాల చట్టం శిరోధార్యతను గట్టిగా చెప్పడం జరగాలి.

సెకితో సౌర విద్యుత్ ఒప్పందం

అదాని గ్రూపుకు చెందిన రాజస్థాన్‌లోని ప్రాజెక్టుల నుండి ఏడాదికి 7000 మెగావాట్ల (17,000 మిలియన్ యూనిట్లకు మించకుండా) సౌర విద్యుత్ కొనుగోలుకు వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వ ఆదేశం మేరకు రాష్ట్ర విద్యుత్ పంపిణీ కంపెనీలు భారత సౌర విద్యుత్ సంస్థ (సెకి)తో చేసుకున్న 25 ఏళ్ళ ఒప్పందం (పవర్ సప్లై అగ్రిమెంట్ పిఎస్ఎ) అనేక విధాలుగా నష్టదాయకమైనది. మోడి ప్రభుత్వ ఆశ్రిత పెట్టుబడిదారీ విధానంలో భాగంగా, మధ్య దళారిగా సెకి టెండర్లలో పేర్కొంటున్న షరతులు తమకు కావలసిన పెట్టుబడిదారీ సంస్థలకు ఎంపిక చేయడానికి వీలుగా తొత్తడం చేస్తున్నది. సౌర విద్యుత్ పరికరాలను తయారు చేసే సామర్థ్యం ఉన్న (ఉత్పత్తి చేయకపోయినా) సంస్థలే ఎంపికయ్యేలా టెండరు షరతులను రూపొందించింది. దీనితో, అలాంటి సామర్థ్యం లేని సంస్థలు టెండర్లు వేయడానికి వీలు లేకుండా పోయింది. నిజమైన పోటీకి తావు లేకుండా పోయింది. తొలుత పేర్కొన్న రేటును అదాని గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ (ఎజిఈఎల్), అజూర్ పవర్ ఇండియా లిమిటెడ్ (ఎపిఐఎల్) యూనిట్‌కు రూ.2.93 నుంచి రూ.2.42కు తగ్గించాక, సెకి వాటిని ఎంపిక చేసింది. దీనికి తోడు మధ్య దళారిగా సెకికి యూనిట్‌కు ఏడు పైసలు చొప్పున కొనుగోలు సంస్థలు (ఎపి డిస్కాంలు) చెల్లించాలి. డిస్కాములే నిజమైన పోటీకి, అత్యధికంగా సంస్థలు పాల్గొనేందుకు వీలు కల్పించే షరతులతో నేరుగా టెండర్లు పిలిచి, అతి తక్కువ రేట్లను పేర్కొన్న సంస్థలను ఎంపిక చేస్తే పలు విధాలుగా ప్రయోజనకరంగా ఉండేది. సెకికి యూనిట్‌కు చెల్లించాల్సిన కమిషన్ 7 పైసలు చొప్పున భారీ మొత్తం ఆదా అయ్యేది. అంటే, ఏడాదికి రూ.119 కోట్ల చొప్పున 25 ఏళ్ళలో రూ.2975 కోట్ల మేరకు ఆదా అయ్యేది.

సెకి పై రెండు సంస్థలను ఎంపిక చేసిన నాటికి పోటీ బిడ్డింగు ద్వారా తేలిన సౌర విద్యుత్ రేట్లు చాలా తక్కువగా ఉన్నాయి. యూనిట్‌కు రూ.1.99 వరకు ఆ రేట్లు తగ్గాయి. ఆ విధంగా చూస్తే, యూనిట్‌కు 50 పైసల చొప్పున (సెకి కమిషన్‌తో కలుపుకుని) 17000 మి.యూ కు ఏడాదికి రూ.850 కోట్ల చొప్పున 25 ఏళ్ళలో రూ.21,250 కోట్ల మేరకు డిస్కాంలకు కొనుగోలు వ్యయం తగ్గేది. పోటీ బిడ్డింగులో తేలిన తక్కువ చార్జీలను బట్టి ఈ మొత్తంలో కొంత మార్పు ఉండవచ్చు.ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ కమిషన్ (ఎపిఈఆర్‌సి) వివరాలను వెల్లడించకుండా, బహిరంగా విచారణ జరపకుండా ఇచ్చిన ఆమోదంతో, రాష్ట్ర ప్రభుత్వం, డిస్కాంలు సెకితో 2021 డిసెంబరు మొదటి తేదీన పిఎస్ఎ చేసుకున్నాయి. ఒకేసారి 7000 మె.వా సౌర విద్యుత్ కొనుగోలుకు ఒప్పందం చేసుకోవటం అసాధారణం. సెకితో తాము చేసుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందం (పిపిఎ) ప్రపంచంలోనే అతి పెద్దది అని అదాని కంపెనీ 2021 డిసెంబరు 14న ప్రకటించింది. 2025 సెప్టెంబరు, 2026 సెప్టెంబరుల నుండి 3000 మె.వా చొప్పున, 2027 సెప్టెబరు నుండి మరో 1000 మె.వా. చొప్పున ఈ సౌర విద్యుత్ కొనుగోలుకు ఎపి డిస్కాంలు, రాష్ట్ర ప్రభుత్వం సెకితో పిపిఎ చేసుకున్నాయి. ఆ మేరకు సరఫరా ప్రారంభమయ్యే నాటికి అంత సౌర విద్యుత్ రాష్ట్రానికి అవసరం లేదు. అనేక సంవత్సరాలుగా మిగులు విద్యుత్‌ను బ్యాక్ డౌన్ చేయాలని (ఉత్పత్తి తగ్గించాలని) ధర్మల్ విద్యుత్ ప్లాంట్లను ఆదేశించటం, అలా ఉత్పత్తి చేయని విద్యుత్‌కు స్థిర చార్జీలను చెల్లించటం, మరోపక్క పీక్ కొరతను తీర్చటానికి మార్కెట్లో చాలా అధిక ధరలకు స్వల్పకాలిక విద్యుత్ కొనుగోళ్ళు చేస్తున్న పరిస్థితులు కొనసాగుతున్నాయి. విద్యుత్ డిమాండు పెరుగుదల, విద్యుత్ లభ్యత, మిగులు, పీక్ సమయాలలో కొరత అంచనాల ప్రకారం చూస్తే వచ్చే మూడేళ్ళలో కూడా ఇలాంటి నష్టదాయక పరిస్థితి కొనసాగుతుందని స్పష్టం అవుతుంది. అంటే, అదాని సౌర విద్యుత్‌ను కొనేందుకు డిస్కాంలు ఏ మేరకు ధర్మల్ విద్యుత్‌ను బ్యాక్ డౌన్ చేయాల్సి వస్తే ఆ మేరకు నివారించదగిన స్థిర చార్జీలను చెల్లించాల్సి వస్తుంది. అవన్నీ ఎఫ్‌పిపిసిఎ రూపంలో వినియోగదారులపై పడతాయి. ఉత్పత్తి సామర్థ్యాన్ని బ్యాక్ డౌన్ చేయాల్సిన మేరకు ఎపి జెన్‌కో, ఎపిపిడిసిఎల్ వంటి రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, ఎన్‌టిపిసి వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలే సాంకేతికపరంగా, ఆర్థికంగా నష్టపోతాయి.

ఏటేటా డిమాండు పెరుగుదల, విద్యుత్ లభ్యత, అదనంగా చేర్చాల్సిన విద్యుత్ సామర్థ్యాన్ని వాస్తవికంగా అంచనా వేసుకుని, హెచ్చుతగ్గులుండే డిమాండును తీర్చేందుకు సాంకేతికంగా సాధ్యమైన మేరకు విద్యుత్ మిశ్రమం (ధర్మల్, జల విద్యుత్, పునరుత్పత్తి అయ్యే సౌర, పవన విద్యుత్ వంటి వాటి మిశ్రమం) సమ తూకంలో ఉండేటట్లు పిపిఎలు చేసుకోవాలి. దానివల్ల మిగులు విద్యుత్ సాధ్యమైనంత తక్కువగా ఉండేటట్లు చూసేందుకు వీలవుతుంది. వినియోగదారులపై భారాలు కూడా ఆ మేరకు తగ్గుతాయి. ఒకేసారి 7000 మె.వా. సౌర విద్యుత్‌కు పిఎస్ఎ చేసుకోవటం వల్ల అదనపు భారాలు పెరుగుతాయి. ప్రతి సంవత్సరం సౌర విద్యుత్ ఏ మేరకు అవసరమౌతుందో వాస్తవిక అంచనాలు వేసుకుని, ఆ మేరకు లభ్యమయ్యే విధంగా పిపిఎలు చేసుకుని అనవసర భారాలను నివారించుకునే అవకాశాలను సెకితో చేసుకున్న ఒప్పందం వల్ల డిస్కాములు కోల్పోయాయి.

రైతు కోసం గళమెత్తిన సంస్కర్త ఫూలే

పందొమ్మిదవ శతాబ్దపు సంఘ సంస్కర్తల్లో రైతుల గురించి పోరాడిన ఏకైక సంస్కర్త జోతిరావు ఫూలే. జోతిరావు తండ్రి గోవింద్ రావు పూల వ్యాపారి. ఆయనకు కొంత భూమి ఉండేది. ఆ భూమిలో పూలు పండించి పూనాలోని తన అంగట్లో అమ్మేవాడు. చిన్నతనంలో జోతిరావు కూడా పొలంలో, అంగడిలో పనిచేశాడు. అలా రైతు నేపథ్యం నుండి వచ్చిన ఫూలే ఆనాటి శూద్రులు, అతి శూద్రులు ఎదుర్కొంటున్న వివిధ సామాజిక సమస్యలతో పాటు రైతు, కార్మిక సమస్యలపై కూడా పోరాడారు.ఖండే అనే నాయకుడితో కలిసి బొంబాయిలో కార్మిక సంఘం నెలకొల్పారు. సామాజిక ఆర్థిక పోరాటాలు రెండింటినీ ఆయన నిర్వహించారు. చాలా వరకు సామాజిక దోపిడి. ఆర్థిక దోపిడి కలిసే ఉంటాయి. మన దేశంలో మరీనూ. ప్రతిఘటన లేని ఆర్థిక దోపిడీకి సామాజిక పెత్తనం ఒక అదనపు సాధనం. కనుక ఫూలే రెండు రంగాల్లోనూ పోరాడారు. పూనా ప్రజల చేత 'మహాత్మా' అన్న బిరుదు పొందిన ఫూలే 1827 ఎప్రిల్ 11న పూనాలో పుట్టారు. 1890 నవంబర్ 28న మరణించారు.ఆనాటి రైతు సమస్యలను బ్రిటిష్ పాలకుల దృష్టికి తెచ్చి వాటి పరిష్కారానికి ఫూలే పలు చర్యలు సూచించారు. దాదాపు 150 ఏళ్ల క్రితం 1883లో సేత్కార్యాచ అసూడ్ (సేద్యగాని చర్నాకోల) పేరుతో మరాఠీలో రైతు సమస్యలపై ఒక పుస్తకం రాశారు. అందులో రైతు శ్రమ ఫలితాన్ని మతాచారాల పేర పురోహితులు, భూవివాదాల్లో రైతులను మోసగించి కులకర్ణీలు, బ్రాహ్మణ ఉద్యోగులు అలాగే ప్రభుత్వం వారిని ఎలా దోచుకొంటుందో వివరంగా చెప్పారు. ఆ సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన సూచనలు నేటికీ ప్రాసంగికమైనవే.సనాతన ధర్మం ఎంతో గొప్పదని ఎవరు ఎంత భుజం చరిచినా అది శూద్రులను, అతిశూద్రులను ఎలాంటి హక్కుల్లేని దాసులుగా మార్చిందన్నది దాచిపెట్టలేని నిజం. వర్ణాశ్రమ ధర్మాన్ని, పురాణాలను, వేదాలను సవాలు చేసిన ఫూలే రైతుల కోసం కూడా గళం విప్పారు. ఫూలేకు ముందు ఆ తర్వాత వచ్చిన అనేక మంది సంస్కర్తలు ఆంగ్లేయ విద్యతో, యూరపు ఉద్యమాలతో స్ఫూర్తి పొంది హిందూ మతంలో సంస్కరణల కోసం కృషి చేశారు. జవహర్ లాల్ నెహ్రూ చెప్పినట్లు ఆ సంస్కరణలు సమాజంలోని అట్టడుగు తరగతులకు చేరలేదు. ఫూలే దానికి ఒక మినహాయింపు.హిందూ మతంలో సముద్రయానంపై విధించిన నిషేధం కూడా దోపిడీలో భాగమేనని ఫూలే చెప్పారు. పశ్చిమ దేశాల విజ్ఞానాన్ని, అక్కడి మానవ హక్కులను మన దేశ వాసులు గమనిస్తే తమ ఆధిపత్యానికి, దోపిడికి ప్రమాదం ఏర్పడుతుందని భావించిన ఆధిపత్య వర్గాలు భయపడ్డాయన్నారు. శూద్ర రైతుల దయనీయ స్థితికి మతపరమైన, సమాజపరమైన కారణాలు అనేకం ఉన్నాయి. వాటిలో కొన్నింటినైనా చర్చకు పెట్టాలన్న ముఖ్య ఉద్దేశంతో తాను ఆ గ్రంథం రాశానని చెప్పారు. మతం మానవ కల్పితమే కాదు, అది క్రూరమైందని కూడా ఆయన అన్నారు. బ్రాహ్మణోమ దైవతం (బ్రాహ్మణుడే నా దైవం) అన్న భావన శూద్ర రైతుల్లో ఉన్నంత కాలం వారు పీడన నుండి బయటపడరని చెప్పారు.రైతును పురోహితులు దోచుకోవడం అతను పుట్టక ముందు నుండే మొదలు పెడ్తారు. అతను చనిపోయాక ఉత్తర క్రియలు, శ్రాద్ధకర్మల పేర కూడా ఎలా దోచుకుంటారో ఫూలే తన పుస్తకంలో వివరంగా చెప్పారు.బ్రిటిష్ పాలనలో రైతులపై విధిస్తున్న భూమి శిస్తును కట్టలేని స్థితిని వివరిస్తూ ఫూలే ఒక విషయం చెప్పారు. గతంలో రాజుల దగ్గర సైనికులుగా, గుర్రాలు, పశువులు, ఒంటెలు, ఏనుగులకు సంరక్షకులుగా శూద్ర అతిశూద్రుల కుటుంబాల నుండి ఎవరో ఒకరు ప్రభుత్వ ఉద్యోగంలో ఉండేవారు. దాని వల్ల ఆ కుటుంబాలకు భూమి శిస్తు చెల్లించడం ఒక సమస్యగా ఉండేది కాదు. ఇప్పుడు ఆ ఉద్యోగాలు లేవు రైతులు భూమి శిస్తు చెల్లించలేక పోతున్నారని చెప్పారు. కేవలం కొద్ది పాటి భూమిపై ఆధారపడి జీవించే వారి స్థితి నేటికీ అలాగే ఉంది. భూమి శిస్తు లేకపోయినా రైతులు రకరకాల దోపిడీకి గురవుతున్నారు.తక్కువ భూమి గల రైతులు గొర్రెలు, మేకలు, పశువులు పెంచుకొని కొంత ఆదాయం పొందేవారు. బ్రిటిష్ పాలకులు పచ్చిక బయళ్లను కూడా అడవులుగా గుర్తించడం వల్ల జీవాలకు మేత లేదు. కనుక అడవుల్లో కొంత భాగాన్ని పచ్చిక బయళ్ల కోసం గ్రామాలకు అప్పగించాలని కోరారు. బ్రిటిష్ వారి పారిశ్రామిక ఉత్పత్తులతో పోటీ పడలేక దేశంలోని వృత్తిదార్లు బతుకుదెరువు కోల్పోయారు. తిండి దొరకని స్థితికి చేరారు. అర్ధాకలితో చస్తున్నారని ఫూలే చెప్పారు. రైతులు ఆత్మహత్యల గురించి ఆయన ప్రస్తావించలేదు. కాని ఆత్మహత్య చేసుకోవాలన్న ఆలోచన మాత్రం వారికి కల్గుతోందని చెప్పారు.బ్రిటిష్ ప్రభుత్వ వైఫల్యాలను కూడా ఆయన వదల్లేదు. చదువు పేర స్థానిక పన్నుల రూపంలో లక్షల రూపాయలను వసూల్ చేస్తున్నారు. అందులో మూడవ వంతు మాత్రమే అక్కడో ఇక్కడో స్థాపించిన బడులపై ఖర్చు చేస్తున్నారు. పిల్లలను బడికి పంపిస్తున్న రైతుల సంఖ్య చాలా తక్కువ. రైతులందరూ తమ పిల్లలను తప్పక బడికి పంపాలన్న ఉత్తర్వును ప్రభుత్వం జారీ చేయాలని ఫూలే కోరారు. అలా నిర్బంధోచిత విద్య ఆవశ్యతను ఆయన శతాబ్దంన్నర క్రితమే చెప్పారు. పాఠాలు చెప్పాల్సిన పంతుళ్లు పవిత్రం అంటూ విద్యార్థులపై ఆంక్షలు పెడతారు. పైగా క్రతువుల నిర్వహణల్లో మునిగి చదువు చెప్పరు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదు. కనుక రైతుల పిల్లలు ఎంతమంది చదువుకొన్నారు. వారిలో ఎంత మంది ప్రభుత్వ ఉద్యోగంలో చేరగల విద్యను పొందారు అన్న విషయాలను ప్రభుత్వం రాజ పత్రం (గెజిట్)లో ప్రచురించాలని ఫూలే డిమాండ్ చేశారు. అన్ని ఉద్యోగాలను బ్రాహ్మణులే కాజేయకుండా వారికి వారి జనాభా ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాలు కేటాయించి మిగిలిన ఉద్యోగాలను శూద్ర అతిశూద్రులకు ఇవ్వాలన్నారు. రైతుల పిల్లలకు నాణ్యమైన విద్య అందాలంటే రైతు కుటుంబాల నుండే టీచర్లు ఉండాలి. విద్యార్థులకు ఒక నిర్ణీత కాలం సాధారణ విద్యనందించి ఆ తర్వాత వ్యవసాయ సంబంధ శిక్షణనివ్వాలి. వారిలో సత్ప్రవర్తన గల విద్యార్థులను 6వ తరగతి పాసయ్యాక గ్రామ పాటిళ్లుగా నియమించాలి. అలాచేస్తే బ్రాహ్మణ కులకర్ణీ (కరణాల)లు పెట్టే బాధల నుండి రైతులను తప్పించవచ్చు. కొంత కాలం పాటు ప్రభుత్వ ఉద్యోగాల్లో నియమించడం ఆపేసి ఆ ఉద్యోగాల్లోకి రైతు కుటుంబాల యువకులను తీసుకోవాలని కూడా ఆయన సూచించారు. బ్రిటిష్ పాలకులు ఆ పని చేయకపోయినా ఫూలే అభిమాని సాహు మహరాజు తన రాజ్యంలో బ్రాహ్మణేతరులకు రిజర్వేషన్లను అమలు చేశారు. ముప్పయ్యేళ్లకు ఒకసారి ప్రభుత్వం భూమి శిస్తును సవరిస్తుంది. ఆ సమయంలో ఎంతోకొంత శిస్తును పెంచకుండా బ్రిటిష్ అధికార్లు ఒప్పుకోరు. పైగా భూమిని సర్వే చేస్తున్నప్పుడు అక్కడ ఉండాల్సిన బ్రిటిష్ అధికార్లు ఆ పనిని బ్రాహ్మణ ఉద్యోగులకు వదిలి వేటకు వెళ్తారు. ఒక క్రమ పద్ధతి లేకుండా బ్రాహ్మణ ఉద్యోగులు శిస్తును పెంచుతారు. భూ వివాదాల కేసుల్లో బ్రాహ్మణ గుమస్తాలు రైతుల స్టేట్‌మెంట్లను మార్చి రాస్తారు. వాటి ఆధారంగా మెజిస్ట్రేట్లు తప్పుడు తీర్పులిచ్చి రైతులకు అన్యాయం చేస్తున్నారు. ఎక్కువ భూమిగల రైతులు తమ భూమిని సాగు చేయక పడావు పెడుతున్నారు. ఫలితంగా తిండి గింజల ఉత్పత్తి తగ్గుతోంది. పెరుగుతున్న జనాభాకు తగినట్లు పంటల ఉత్పత్తికి ప్రభుత్వం చర్యలు చేపట్టదు. తమ గోడును కలెక్టర్‌కు చెప్పుకోవడానికి వచ్చిన రైతును బ్రాహ్మణ ఉద్యోగులు గోస పెడ్తారు. తప్పుడు సాకులతో రైతులను అరెస్టు చేయిస్తారు. కేసులు ఎత్తేయడానికి గుమాస్తాలు, పోలీసులు లంచాలు గుంజుతారు. వారు వడ్డీ వ్యాపారుల నుండి కూడా లంచాలు తీసుకొని రైతులను కష్టాల పాల్జేస్తున్నారు. మద్యం, వేట ఈ రెండింటి మైకంలో పడిన ఆంగ్లేయ అధికారులు రైతుల గోస పట్టించుకోరని ఫూలే విమర్శించారు.వ్యవసాయ ఉత్పత్తిని పెంచడానికి కూడా ఫూలే పలు సూచనలు చేశారు. వ్యవసాయంలో యూరపు దేశాల తరహాలో ఆధునిక పనిముట్లను ప్రవేశపెట్టాలి. వాటి ఉపయోగంపై శిక్షనివ్వాలన్నారు. గోమాంస భక్షణను ఆయన వ్యతిరేకించలేదు. అయితే వ్యవసాయానికి అవసరమైన పశువుల సంఖ్య తగ్గకుండా ముస్లింలు, ఆంగ్లేయులు విదేశాల నుండి దిగుమతి చేసుకొని వాటి మాంసం తినాలన్నారు. వాగులపై ప్రభుత్వం చిన్న చిన్న ఆనకట్టలు కట్టి వర్షపు నీటితో పాటు నదుల్లోకి పశువులను వెళ్లే భూసారాన్నీ కాపాడాలని కోరారు. కొండలు, గుట్టల్లో వీలైనన్ని చెరువులు కట్టించాలి. వాటి వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయి. పంటల దిగుబడులూ పెరుగుతాయి. సేద్యపు బావులు తవ్వుకొనే రైతులకు ప్రోత్సాహాలు అందించాలి. విదేశాల నుండి మేలు జాతి గొర్రెలను ప్రభుత్వమే దిగుమతి చేసుకొని ఆ జాతిని అభివృద్ధి చేయాలి. అడవి జంతువుల నుండి పంటలు కాపాడుకోవడానికి రైతులకు తుపాకీ ఉంచుకోవడానికి అనుమతినివ్వాలి. లేదంటే పంట నష్టాన్ని ఉన్నతాధికారుల జీతాల్లో కోసి రైతులకివ్వాలి. కమ్మరి, వడ్రంగి పని నేర్చుకొన్న రైతు కుటుంబాల పిల్లల్ని విదేశాలకు తీసుకెళ్లి అక్కడి వ్యవసాయ పాఠశాలలను, పంటపొలాలలను చూపెట్టాలి. దాని వల్ల వారు మెరుగైన వ్యవసాయ పరికరాలను తయారు చేయగలరు. లక్షలాది రైతులు సరైన తిండికీ, బట్టకు నోచుకోలేని దశలో పోలీసు, న్యాయ శాఖ, మిలిటరీ, రెవెన్యూ తదితర ఉద్యోగులకు ప్రభుత్వం భారీగా వేతనాలు, పింఛన్లు ఇవ్వడమేమిటని ప్రశ్నించారు? అలా అని తక్కువ జీతం పొందే సైనికులు, కమ్మర్లు, వడ్రంగుల వంటి వారి జీతాలు తగ్గించరాదు.